దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls
E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 120 | ది. 10-7-2025 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 120 | Date : 10-7-2025 | Thursday | Pages : 8 | Rs.1/- |

## ప్రజల సేవ కోసమే టెక్నాలజీ

- ప్రజలకు ఉపయోగపడినప్పుడే సాంకేతికతకు సార్థకత
- ప్రజలకు వైద్య ఖర్చులు పెరిగిపోతున్నాయ్... భారం తగ్గించాలి
- పంటల సాగు మొదలుకుని... మార్కెటింగ్ వరకు రైతులకు అండగా నిలవాలి
- పేదలకూ నాణ్యమైన విద్య అందాలి... వారి భవిష్యత్ అందంగా ఉండాలి
- వివిధ శాఖల్లో గేట్స్ ఫౌండేషన్ సహకారంతో చేపడుతున్న కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష.



**అమరావతి, జూలై 9 (వార్తాప్రభ) :** అప్పుడు.. ఇప్పుడు.. ఎప్పుడైనా సరే తాను టెక్నాలజీ గురించి పదే పదే మాట్లాడేది ప్రజల కోసం.. ప్రజలకు మెరుగైన సేవలందించడం కోసమేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వివిధ శాఖల్లో గేట్స్ ఫౌండేషన్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై బుధవారం సచివాలయంలోని మొదటి బ్లాకులో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. వ్యవసాయం, విద్య, వైద్యం, పర్యావరణం, ఇన్ఫ్రా, ఆర్టీజీఎస్, స్వర్ణాంధ్ర విజన్-2047, ప్రభుత్వ పాలనలో ఉద్యోగుల కెపాసిటీ బిల్డింగ్ వంటి అంశాల్లో గేట్స్ ఫౌండేషనుతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. ఆయా రంగాల్లో టెక్నాలజీని వినియోగించుకుని ప్రజలకు సేవలను మరింత దగ్గర చేసే అంశంపై గేట్స్ ఫౌండేషన్ సహకారం తీసుకుంటోంది. ఈ సందర్భంగా ఆయా శాఖల్లో బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి చేపడుతున్న కార్యక్రమాల ప్రగతి, పురోగతి వంటి అంశాలపై సీఎం చర్చించారు.

**టెక్నాలజీ కావాలి.. ప్రజలకు ఉపయోగపడాలి..** ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "ప్రస్తుత యుగంలో టెక్నాలజీ పెద్దఎత్తున అందుబాటులో ఉంది. టెక్నాలజీ ద్వారా చాలా వరకు పనులు త్వరితగతిన పూర్తి చేయగలుగుతున్నాం. అయితే ఆ టెక్నాలజీ ప్రజలకు ఎంతవరకు చేరువ చేయగలిగామనేదే ప్రధానం. రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సేవలందిస్తోంది. ఆగస్టు 15వ తేదీ నాటికి.. దాదాపు 95 నుంచి 97 శాతం ప్రభుత్వ సేవలు ప్రజలకు ఆన్ లైనులోనే అందుబాటులోకి వచ్చేస్తాయి. ఈ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు.. వారికి అర్థమయ్యేలా అవగాహన కల్పించాల్సిన అవసరం కూడా ఉంటుంది. బిల్ గేట్స్ ఫౌండేషన్ వద్ద ప్రపంచ వ్యాప్తంగా ఆయా రంగాల్లో అనుసరించే విధానాలకు సంబంధించిన సమాచారం ఉంటుంది. అలాగే టెక్నాలజీ పరంగా ఆయా అంశాల్లో ఎలా ముందుకెళ్లాలనే విషయంలోనూ వారికి నైపుణ్యం ఉంది. అందుకే వారితో కలిసి పని చేస్తున్నాం. అయితే ఆయా రంగాల్లో మనం అందిపుచ్చుకున్న సాంకేతికతను ప్రజలకు.. మరీ ముఖ్యంగా పేదలకు అందుబాటులోకి తేవాలి. టెక్నాలజీ ద్వారా ప్రజలు లాభం పొందాలి. అప్పుడే సాంకేతికతకు సార్థకత చేకూరుతుంది." అని చంద్రబాబు చెప్పారు.

**విద్య, వైద్యం ప్రజలకు భారం కాకూడదు..** "వైద్యం, విద్య, వ్యవసాయం వంటి రంగాల్లో ప్రభుత్వం టెక్నాలజీని వినియోగించడానికి ప్రత్యేక కారణం ఉంది. ఈ రంగాలు ప్రజలు, పేదలకు అత్యంత అవసరమైనవి. రాన్రాను వైద్యమనేది సామాన్యునికి భారంగా మారుతోంది. ప్రజలపై వైద్య ఖర్చుల భారం తగ్గాలి. కొన్ని కొన్ని రోగాలకు కోట్లాది రూపాయల మేర డబ్బులు అవసరమవుతున్నాయి. అందుకే ఆరోగ్య రంగాన్ని టెక్నాలజీతో అనుసంధానించే అంశంపై దృష్టి పెట్టాం. ప్రతిఆరు నెలలకోసారి ప్రజలకు రక్త పరీక్షలు చేపట్టాలి. రోగాలు ఏమైనా వచ్చే అవకాశం ఉందా.. అనేది ముందుగానే గుర్తించాలి. ఆ డేటా ఆధారంగా ప్రజలకు ముందుగానే ఆరోగ్య సలహాలు.. సూచనలు అందించేలా చూడాలి. ప్రజల హెల్త్ రికార్డులను డిజిటలైజ్ చేయడం ద్వారా వారికి కావాల్సిన వైద్య సేవలు, సూచనలు అందించాలి. ప్రతి రోజూ వ్యాయామం, యోగా వంటివి చేస్తే.. సగం రోగాలు తగ్గిపోతాయి. అలాగే మన ఆరోగ్య పద్ధతులు మార్చుకుంటే చాలా రోగాలు దరిచేరవు. ఇక పుట్టిన పిల్లల్లో వైకల్యం మొదలుకుని.. పోషకాహార లోపాలు ఏమైనా ఉన్నాయా అనే విషయాన్ని గుర్తించగలగాలి. దీని కోసం కేర్ అండ్ గ్రో విధానాన్ని అనుసరిస్తున్నాం. ఎవరెవరికి ఏయే ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఉన్నాయో తెలుసుకుని.. వారిని నిరంతరం మానిటర్ చేసేలా ఉండాలి. ఆఫ్ లైన్, ఆన్ లైన్ మెడికల్ కన్సల్టేషన్ ఉండాలి. తక్కువ ఖర్చుతో వైద్యం అందాలి. ఇదంతా చేయాలంటే డేటా అవసరం.. అది టెక్నాలజీతోనే సాధ్యం. ఆయుష్మాన్ భారత్ డేటా మిషనుతో మన దగ్గరున్న డేటాను అనుసంధానం చేసుకోవాలి. ఇక విద్యా ప్రమాణాలు మెరుగుపడాలన్న నేటితరంలో టెక్నాలజీ వినియోగం చాలా అవసరం. నాణ్యమైన విద్యను.. తక్కువ ఖర్చుతో పేదలకు.. మధ్యతరగతి ప్రజలకు ఎలా అందించాలనే అంశాలను పరిశీలించాలి. ఇది టెక్నాలజీతో సులువు అవుతుంది. విద్యార్థులకు చక్కటి విద్యను అందించగలిగితే.. వారి భవిష్యత్తు అందంగా ఉంటుంది. పంటలు వేయడం మొదలుకుని.. పంట అమ్ముకునేంత వరకు రైతులు ఎలాంటి మెళుకువలు అనుసరించాలనే అంశంపై పక్కా సమాచారం అవసరం. భూసార పరీక్షలకు సంబంధించిన డేటా రైతులకు అందుబాటులో ఉంటే.. దానికి అనుగుణంగా సాగు చేస్తారు.

## కాంగ్రెస్ పెద్దలను కలవకుండానే ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న రేవంత్ రెడ్డి

- ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయిన రేవంత్
- రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలపైచర్చలు జరిపిన సీఎం
- కపిల్ దేవ్, అజయ్ దేవగన్ లతో భేటీ



**హైదరాబాద్,జూలై 9 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రెండు రోజుల ఢిల్లీ పర్యటనను ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చించేందుకు సోమవారం ఆయన దేశ రాజధానికి వెళ్లారు. ఈ పర్యటనలో ఆయన పూర్తిగా పాలనాపరమైన అంశాలపైనే దృష్టి సారించడం గమనార్హం. పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో భేటీ అయి, తెలంగాణలో క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సహకరించాలని కోరారు. రాబోయే ఖేలో ఇండియా క్రీడలను, 2036 ఒలింపిక్స్‌లోని కొన్ని ఈవెంట్లను రాష్ట్రంలో నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, పీయూష్ గోయల్‌తో సమావేశమై రాష్ట్రానికి యూరియా సరఫరా, జహీరాబాద్ స్మార్ట్ సిటీకి నిధులు, వరంగల్ విమానాశ్రయం అభివృద్ధి, పారిశ్రామిక కారిడార్లకు ఆర్థిక చేయూత వంటి అంశాలపై చర్చించారు. ఈ పర్యటనలో రాజకీయాలతో పాటు క్రీడా, సినీ రంగ ప్రముఖులతోనూ సీఎం సమావేశమయ్యారు. టీమిండియా మాజీ కెప్టెన్ కపిల్ దేవ్‌తో భేటీ కాగా, తెలంగాణలో క్రీడాభివృద్ధికి తన పూర్తి సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రముఖ బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ కూడా సీఎంను కలిసి రాష్ట్రంలో ఫిల్మ్ స్టూడియో నిర్మాణానికి ఆసక్తి చూపారు. అయితే, ఈ పర్యటనలో రేవంత్ రెడ్డి ఏఐసీసీ పెద్దలతో ఎవరితోనూ భేటీ కాకుండానే తిరిగి రావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## మెగా పేరెంట్ టీచర్ మీట్ 2.0

- రాష్ట్ర వ్యాప్తంగా హాజరు కానున్న 2 కోట్ల మంది విద్యార్థులు-తల్లితండ్రులు- ఉపాధ్యాయులు
- సరికొత్త రికార్డు దిశగా ఈ సమావేశం
- పుట్టపర్తిలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌కు హాజరు కానున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్



**అమరావతి, జూలై 9 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ మరో రికార్డు సృష్టించేందుకు సిద్ధమైంది. ఒకే రోజున 2 కోట్ల మందితో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ప్రభుత్వం నిర్వహించనుంది. విద్యార్థులు, టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీలు, ఉద్యోగులు, అధికారులు, దాతలు, పూర్వ విద్యార్థులు...ఇలా అందరినీ ఒక చోటుకు ప్రభుత్వం తీసుకొస్తోంది. ఈ బృహత్తర కార్యక్రమాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇది రెండో కార్యక్రమం. రేపు పుట్టపర్తి నియోజకవర్గం, కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ హాజరు కానున్నారు. విద్యార్థులు, వారి తల్లితండ్రులు ఉపాధ్యాయులతో సీఎం మాట్లాడనున్నారు.

**61 వేల విద్యాసంస్థలు...2 కోట్లమంది భాగస్వాములు..** రేపు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్, జూనియర్ కాలేజీలలో మెగా పీటీఎం 2.0ను ఒక ఉత్సవంలా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. 74,96,228 మంది విద్యార్థులు, 3,32,770 మంది ఉపాధ్యాయులు, 1,49,92,456 మంది తల్లిదండ్రులు, దాతలు ఈ వేడుకలో పాల్గొనున్నారు. మొత్తంగా 2.28 కోట్ల మంది ఈ కార్యక్రమంలో భాగస్వాములు కానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఈ మెగా పేరెంట్ టీచర్ సమావేశం సరికొత్త రికార్డు సృష్టించనుంది. ఇక ప్రతీ ఏడాది తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య ఆత్మీయ సమావేశాన్ని పీటీఎం పేరిట ప్రభుత్వం నిర్వహించనుంది. కార్పొరేట్ స్కూళ్లకు మాత్రమే పరిమితమైన ఈ పేరెంట్ టీచర్ మీటింగ్స్ ను ప్రభుత్వ అధీనంలో నడిచే పాఠశాలలో నిర్వహించాలని మంత్రి నారా లోకేష్ సంకల్పించారు. ఈ మేరకు వరుసగా రెండో ఏడాది కూడా పండుగ వాతావరణంలో విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, ఇతర భాగస్వాములతో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు.

## ఆంధ్ర జ్యోతి డిప్యూటీ చీఫ్ ఫోటోగ్రాఫర్ శివ కుమార్ పై వైసీపీ కార్యకర్తల దాడి అమానుషం

- ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నాయకులు ఖండన

**విజయవాడ,జూలై 9 (వార్తాప్రభ) :** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనలో ఆంధ్రజ్యోతి డిప్యూటీ చీఫ్ ఫోటోగ్రాఫర్ శివకుమార్ పై వైసీపీ కార్యకర్తలు జరిపిన దాడిని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శాఖమూరి మల్లిఖార్జున రావు, ఉపాధ్యక్షులు యేమి నేని వెంకట రమణ, రాష్ట్ర నాయకులు పసుపులేటి చైతన్య, అసోసియేషన్ విజయవాడ నాయకులు తాళ్లూరి అనీల్ కుమార్, గుర్రం సర్ శ్రీనివాసరావు, కోటా రాజా ప్రశాంత్ కుమార్ తీవ్రంగా ఖండిస్తూ, దాడిలో గాయపడ్డ జర్నలిస్ట్ శివకుమార్ కి సానుభూతి తెలియజేశారు. విధినిర్వహణలో వున్న శివకుమార్ పై దాడికి పాల్పడిన నిందితులను అరెస్టు అరెస్ట్ చేయాలని వారు ఓ ప్రకటన లో డిమాండ్ చేశారు. కట్టే వంకర పొయ్యి తీరుస్తుంది, ఇలాంటి ఉన్మాదుల పొగరు కాలమే తీరుస్తుంది. ఇలా రెచ్చిపోతున్న వారి చరిత్ర కాలగర్భంలో కలిసి పోతుందని ప్రతి ఒక్కరూ గ్రహించండని వారు హితవు పలికారు. వారి కండ కావరాన్ని చట్ట ప్రకారం పోలీసులు తీర్చాలని ఏ పీ ఎమ్ పి ఏ నాయకులు డిమాండ్ చేశారు.

## వచ్చే నవంబరు 14,15 తేదీల్లో విశాఖపట్నంలో సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్



**అమరావతి,జూలై 9 (వార్తాప్రభ) :** వచ్చే నవంబరు 14,15 తేదీల్లో రెండు రోజుల పాటు విశాఖపట్నంలో సిఐఐ(కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్)30 వ పార్టనర్ షిప్ సమ్మిట్ జరగనుంది. ఇందుకు సంబంధించిన సన్నాహక ఏర్పాట్లపై బుధవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ టెక్నాలజీని ఉపయోగించి ఈసమ్మిట్ కు సంబంధించిన రిజిస్ట్రేషన్ సహా ఇతర ఏర్పాట్లకు సంబంధించిన అన్ని అంశాలను ఆన్లైన్ చేయాలన్నారు. ఈసమ్మిట్ ను విజయవంతంగా నిర్వహించేందుకు ఇప్పటి నుండే తగిన సన్నాహక ఏర్పాట్లను మొదలు పెట్టాలని పరిశ్రమల శాఖ అధికారులను,విశాఖపట్నం జిల్లా కలెక్టర్ సహా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈసమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించి ఎప్పటికప్పుడు సిఐఐతో సమన్వయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పరిశ్రమలు, వాణిజ్యశాఖ కార్యదర్శి నోడలు అధికారిగా ఉంటారని చెప్పారు. ఈ సమ్మిట్ కు కేంద్ర ప్రభుత్వం నుండి కేంద్ర మంత్రులు పలు శాఖల ఉన్నతాధికారులు సహా భారత పరిశ్రమల సమాఖ్య తదితర సంస్థలకు చెందిన అధిక సంఖ్యలో ప్రతినిధులు పాల్గొనున్నందున అందుకు అనుగుణంగా తగిన పటిష్ట ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్రంలోని ముఖ్యమైన ప్రాజెక్టులను ఈసమ్మిట్లో ఎగ్జిబిషన్ లో షోకేషింగ్ చేసేందుకు ఆయా శాఖల కార్యదర్శులు ఆయా ప్రాజెక్టులు,పథకాలకు సంబంధించిన కంటెంట్ ను గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈసమ్మిట్ కు సంబంధించి వెంటనే మీడియా పార్టనర్ ను ఖరారు చేయాలని సమాచారశాఖ డైరెక్టర్ కు సిఎస్ విజయానంద్ చెప్పారు. ఈసమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్ మాట్లాడుతూ సిఐఐ 30వ పార్టనర్ షిప్ ను సమ్మిట్ కు సంబంధించి సిఎస్ అధ్యక్షతన ఇది తొలి వర్కింగ్ కమిటీ సమావేశమని అన్నారు. ఈనెల 16న రెండవ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం మంత్రుల బృందం (జిఓఎం)సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. వచ్చే వర్కింగ్ కమిటీ సమావేశం నాటికి ఈసమ్మిట్ కు చెందిన లోగో,వివిధ ప్రచారాలకు సంబంధించి వీడియో తదితర మెటీరియల్ ను సిద్ధం చేయడం జరుగుతందని తెలిపారు. విశాఖలో జరిగే పార్టనర్ షిప్పు సమ్మిట్ లో భాగంగా రోడ్డు షో,ఎగ్జిబిషన్,పలు ప్రాజెక్టులకు సంబంధించిన ఎంఓయులను కుదుర్చుకోవడం జరుగు తుందని అన్నారు. ఈపార్టనర్ షిప్పు సమ్మిట్ ను విజయవంతం చేసేందుకు వీలుగా వివిధ శాఖలకు సెక్టార్ వారీగా బాధ్యలను కేటాయించడం జరుగుతోందని చెప్పారు. అంతేగాక సిటీ బ్యూటిఫికేషన్,ఎగ్జిభిషన్,ప్రోటోకాల్,రిసెప్షన్, ఎకామడేషన్,ట్రాన్సుపోర్టు మరియు లాజిస్టిక్స్,వచ్చే నవంబరు 14,15 తేదీల్లో విశాఖపట్నంలో సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ అమరావతి,9 జూలై: వచ్చే నవంబరు 14,15 తేదీల్లో రెండు రోజుల పాటు విశాఖపట్నంలో సిఐఐ(కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్)30 వ పార్టనర్ షిప్ సమ్మిట్ జరగనుంది. ఇందుకు సంబంధించిన సన్నాహక ఏర్పాట్లపై బుధవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ టెక్నాలజీని ఉపయోగించి ఈసమ్మిట్ కు సంబంధించిన రిజిస్ట్రేషన్ సహా ఇతర ఏర్పాట్లకు సంబంధించిన అన్ని అంశాలను ఆన్లైన్ చేయాలన్నారు. ఈసమ్మిట్ ను విజయవంతంగా నిర్వహించేందుకు ఇప్పటి నుండే తగిన సన్నాహక ఏర్పాట్లను మొదలు పెట్టాలని పరిశ్రమల శాఖ అధికారులను, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ సహా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈసమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించి ఎప్పటికప్పుడు సిఐఐతో సమన్వయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పరిశ్రమలు, వాణిజ్యశాఖ కార్యదర్శి నోడలు అధికారిగా ఉంటారని చెప్పారు. ఈ సమ్మిట్ కు కేంద్ర ప్రభుత్వం నుండి కేంద్ర మంత్రులు పలు శాఖల ఉన్నతాధికారులు సహా భారత పరిశ్రమల సమాఖ్య తదితర సంస్థలకు చెందిన అధిక సంఖ్యలో ప్రతినిధులు పాల్గొనున్నందున అందుకు అనుగుణంగా తగిన పటిష్ట ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్రంలోని ముఖ్యమైన ప్రాజెక్టులను ఈసమ్మిట్లో ఎగ్జిబిషన్ లో షోకేషింగ్ చేసేందుకు ఆయా శాఖల కార్యదర్శులు ఆయా ప్రాజెక్టులు,పథకాలకు సంబంధించిన కంటెంట్ ను గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈసమ్మిట్ కు సంబంధించి వెంటనే మీడియా పార్టనర్ ను ఖరారు చేయాలని సమాచారశాఖ డైరెక్టర్ కు సిఎస్ విజయానంద్ చెప్పారు.

## పిఐబీ డైరెక్టర్‌గా పి. రత్నాకర్



**విజయవాడ,జూలై 9 (వార్తాప్రభ) :** విజయవాడలోని పత్రిక సమాచార కార్యాలయ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్‌గా పి రత్నాకర్ బుదవారం బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ మరియు ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియాకు(పిఆర్‌జిఐ) డిప్యూటీ ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్‌గా కూడా ఆయన అదనపు బాధ్యతలు నిర్వహిస్తారు. ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ (ఐఐఎస్) సీనియర్ అధికారి అయిన రత్నాకర్ పిఐబిలో బాధ్యతలు స్వీకరించడానికి ముందు విజయవాడలోని సిబిసి ప్రాంతీయ కార్యాలయంలో డైరెక్టర్‌గా విధులు నిర్వర్తించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కేంద్ర సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన వివిధ క్షేత్ర ప్రచార విభాగాలు మరియు వార్తా విభాగాలలో పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. తన సర్వీసులో విజయవాడలోని దూరదర్శన్ న్యూస్ ప్రాంతీయ వార్తల విభాగం, హైదరాబాద్ పిఐబి మరియు కడపలో ఫీల్డ్ పబ్లిసిటీ డైరెక్టరేట్ అధిపతిగా కూడా పనిచేశారు. రాష్ట్రంలోని పిఆర్‌జిఐకి సంబంధించిన కేంద్ర ప్రభుత్వ సంస్థల ప్రచార కార్యకలాపాలు, క్షేత్ర ప్రచార కార్యకలాపాలు మరియు ప్రింట్ మీడియా సంస్థలకు సంబంధించిన వివిధ కార్యకలాపాలను తన కొత్త హోదాలో సమన్వయం చేస్తానని రత్నాకర్ తెలియజేశారు .

## పక్కా ప్రణాళికతోనే జగన్ పర్యటనలు చేస్తున్నారు

- శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు యత్నిస్తున్నారన్న మంత్రి అచ్చెన్నాయుడు
- ఐదారు జిల్లాల నుంచి జనాలను తరలించడం ఎందుకని ప్రశ్న
- పథకం ప్రకారమే రోడ్లపై మామిడి పండ్లు పోశారని విమర్శ
- పోలీసుల పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు



**అమరావతి,జూలై 9 (వార్తాప్రభ) :** వైసీపీ అధినేత జగన్ చేపడుతున్న పర్యటనలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రైతుల సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన జగన్‌కు లేదని, కేవలం రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకే పక్కా ప్రణాళికతో యాత్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులు నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్‌తో కలిసి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. జగన్ పర్యటనలు సినిమా సెట్టింగుల్లా ఉన్నాయని అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. "పరామర్శకు వెళ్తే రైతులను కలిసి మాట్లాడాలి కానీ, ఐదారు జిల్లాల నుంచి జనాన్ని తరలించడం ఎందుకు? ముందుగా వేసుకున్న పథకం ప్రకారమే రోడ్లపై మామిడి పండ్లను పోశారు. ఇది క్రిమినల్ మైండ్‌తో చేసే పని" అని మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇలాంటి చర్యలతో సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. తోతాపురి మామిడి రైతుల సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించిందని అచ్చెన్నాయుడు తెలిపారు. ఈసారి 7 లక్షల మెట్రిక్ టన్నుల బంపర్ క్రాప్ రావడం, పల్ప్ పరిశ్రమల వద్ద గతేడాది నిల్వలు ఉండటంతో ధర పడిపోయిందన్నారు. ఈ నేపథ్యంలో, పరిశ్రమలతో మాట్లాడి కిలో మామిడిని రూ.8కి కొనేలా ఒప్పించామని, ప్రభుత్వం తరఫున కిలోకు రూ.4 చొప్పున సాయం అందిస్తున్నామని వివరించారు. ప్రకాశం జిల్లా వైసీపీ నేతలు సైతం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఆనందం వ్యక్తం చేసారని తెలిపారు. 2014-2019 హయాంలో మామిడి రైతులకు 2.50 రూ సబ్సిడీని అందచేసామని, ఈ ఏడాది కూడా ప్రభుత్వం అంతే ఇస్తారని భావించారని కానీ అనూహ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేజీకి 4 రూపాయలు రైతులకు ప్రభుత్వంచే అందచేయాలని నిర్ణయించడం పట్ల రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. ఇప్పటికే అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో కొనుగోళ్లు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం రైతులను ఆదుకుంటున్న తర్వాత కూడా జగన్ పర్యటనలు చేయడం వెనుక దురుద్దేశం ఉందని అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేయాలన్నదే ఆయన లక్ష్యంగా కనిపిస్తోందని విమర్శించారు.

## డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





**విజయవాడ,జూలై 9 (వార్తాప్రభ) :** డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు అవుటుపల్లి విజయ కుమారి ఆధ్వర్యంలో మహిళల ందరూ కలిసి అన్నదాన కార్యక్రమానికి వాళ్లే వండి వడ్డెన చేస్తారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పలు రకాల వంటలు చేసి ఒక విందు భోజనంలా ఎంతో సంతోషంతో వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమం లో విజయలక్ష్మి, జ్యోతిశ్వరి, ఉమామహేశ్వరి, బేబీ ఇంకా పలువురు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించిన కాకినాడ జిల్లా ఎస్పీ



**కాకినాడ,జూలై 9 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయం ప్రాంగణంలో గల పోలీసు కన్వెన్షన్ హాల్ నందు పోలీసు అధికారులకు,సిబ్బందికి వైద్య పరీక్షలను నిర్వహించు మెగా మెడికల్ క్యాంపును జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంపు కాకినాడ మెడికవర్ హాస్పిటల్ లాబ్స్, డాక్టర్స్ ద్వారా పోలీసు, సిబ్బందికి గుండె,కిడ్నీ, లివర్, బీపీ, షుగర్ మరియు అనేక రకాల వ్యాధులకు సంబంధించిన సుమారు 20 రకాలు వైద్య పరీక్షలను నిర్వహించడం జరుగుతుంది. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, బందోబస్తులు,విధులను అవిశ్రాంతంగా నిర్వర్తిస్తున్న పోలీసు అధికారులు,సిబ్బంది, హోం గార్డ్స్, మినిస్టరియల్ సిబ్బందికి దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా ముందస్తుగా వ్యాధు లను గుర్తించి,తద్వారా నివారించుటకు ఈ పరీక్షలు ఉపయోగపడతా యని అభిప్రాయపడి,పోలీసు మెన్ వెల్ఫేర్ లో భాగంగా ఈ వైద్య పరీక్షల క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ ఎంజెవి భాస్కరరావు,అదనపు ఎస్పీ ఏఆర్ ఎస్.శ్రీనివాసరావు, కాకినాడ ఎస్డీపివో పాటిల్ దేవరాజ్ మనీష్,మెడికవర్ హాస్పిటల్ నుండి డా.వసంతకుమార్,ఎండీ జనరల్ మెడిసిన్,డా.శుభాకర్ రావు,సెంటర్ హెడ్,డా.అభిలాష్, మేనేజర్,మెడికవర్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి లయన్స్ సహకారం అభినందనీయం



**హనుమాన్ జంక్షన్,జూలై 9 (వార్తాప్రభ) :** విద్యాభివృద్ధికి లయన్స్ క్లబ్ అందిస్తున్న సహకారం అభినందనీయమని సర్పంచ్ కగ్గా పద్మావతి దేవిడ్ అన్నారు. ఓగిరాల ఎంపీపీ స్కూల్ నందు 83మంది విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మేడికొండ బుచ్చిబాపయ్య సహకారంతో పుస్తకాలు పంపిణీ చేశారు. తన స్వగ్రామంలో విద్యాభివృద్ధికి అవసర మైన ఎటువంటి సహకారం చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నట్లు సీని యర్ లయన్స్ నాయకులు బుచ్చిబాపయ్య తెలిపారు. దాతల సేవల ను సద్వినియోగం చేసుకొని చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలు అధి రోహించాలని లైన్స్ క్లబ్ అధ్యక్షుడు పంచకర్ల రమేష్ చక్రవర్తి విద్యార్థు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కార్యదర్శి మాకినేని శ్రీనివాసరావు, కోశాధికారి అక్కినేని రాఘవేంద్రరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ ఫణీంద్ర , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న సచివాలయ సిబ్బందికి వైస్ చైర్మన్ కాజా సన్మానం



**పెడన,జూలై 9 (వార్తాప్రభ) :** పెడన పట్టణంలోని 5వ వార్డు నందుగల దాదాగుంట ఏరియా సచివాలయం నెంబర్-2 లోని సిబ్బంది ఇప్పటివరకు విధులు నిర్వహించి బదిలీపై మరొక సచివాలయంకు వెళ్లే సందర్భంగా పెడన పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ ఖాజా సచివాలయం సిబ్బంది అందరికీ దుశ్శాలువాతో బుధవారం సత్కరించారు. ఎక్కడకి వెళ్లినా క్రమశిక్షణతో విధులను బాధ్యతతో నిర్వహించాలని ఈ సందర్భంగా కాజా అన్నారు పెడన పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని చెప్పినారు అలాగే వివిధ సచివాలయంల నుంచి బదిలీ అయ్యి 2 వ సచివాలయానికి విధులు నిర్వహించడానికి వచ్చిన కొత్త సిబ్బందికి స్వాగతం పలికారు.

## స్వర్గీయ పాశం రవీంద్ర యాదవ్ కు వర్ధంతి నివాళులు



**గుంటూరు,జూలై 9 (వార్తాప్రభ) :** వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్ మరియు శ్రీకృష్ణ అకాడమీ వారి ఆధ్వర్యంలో కీర్తిశేషులు పాశం రవీంద్ర యాదవ్ 9 వ వర్ధంతి సందర్భంగా స్థానిక కొరటిపాడు వాకింగ్ ట్రాక్ నందు రిత్విక సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వారిచే షుగర్, బి పి, జనరల్ చెకప్ మరియు వైద్య సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ స్వర్గీయ పాశం రవీంద్ర యాదవ్ సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. బి సి మహాజన రాష్ట్ర అధ్యక్షులు ఉగ్గం సాంబశివరావు మాట్లాడుతూ పాశం రవీంద్ర యాదవ్ బడుగు బలహీనవర్గాల శ్రేయస్సుకై, అభ్యున్నతికై జీవితాంతం పాటుపడ్డ నిగర్వి, త్యాగశీలి, మానవతావాది అని అన్నారు. ట్రస్ట్ చైర్మన్ పాశం శ్రీకృష్ణదేవరాయ యాదవ్ మాట్లాడుతూ నాన్న సమాజానికి చేసిన సేవలను వివరించారు. పిలిస్తే పలికే వ్యక్తిగా నాన్న పేరు తెచ్చుకున్నారన్నారు. ప్రస్తుత రోజులలో డయాబెటిక్ అనే వ్యాధి వయస్సు తో తారతమ్యం లేకుండా అందరిలో కనబడుతుంది, చిన్న పెద్ద తేడా లేకుండా డయాబెటిక్ పేషెంట్స్ ఎక్కువ అవుతున్నారు. శారీరక శ్రమ లేకపోవడం వల్ల అలాగే జంక్ ఫుడ్ తినడం వల్ల ఈ సమస్య ఎదురవుతున్నట్లుగా తెలిపారు. ఓ.బి.సి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ఎటువంటి పదవి ఆశించకుండా ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి రవీంద్ర యాదవ్ అని కొనియాడారు. ఆరోగ్యమే మహాభాగ్యం అందరూ కూడా ఆరోగ్యాన్ని సంరక్షించుకొని జీవిత కాలాన్ని పెంచుకొని తగిన వ్యాయామం వంటివి చేస్తూ ఉండాలి. రోజు కొంత సమయం నడకకు కేటాయించి, మంచి ఆరోగ్యాన్ని మరియు రోగ నిరోధక శక్తిని పెంపొందించు కోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పాశం సర్దార్ అభినంద్ యాదవ్, కోనంకి మురళీకృష్ణ యాదవ్, ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ యాదవ్, వాకింగ్ ట్రాక్ అధ్యక్షులు కన్నెస్వాని బాచి, జస్వంత్, సతీష్ మరియు రిత్విక హాస్పిటల్ మేనేజర్ యశ్వంత్, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరుపెక్కిన విసన్నపేట పురవీధులు

**విస్సన్నపేట,జూలై 9 (వార్తాప్రభ) :** దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల సమ్మె పిలుపులో భాగంగా విసన్నపేటలో అన్ని విభాగాల వర్కర్స్ యూనియన్లు సమ్మెలో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు నాగరాజు సారథ్యంలో పాల్గొన్నారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ , ఆశా వర్కర్ , తాపీ వర్కర్ పంచాయతీ వర్కర్స్, టాటా ఏసీ వర్కర్, శ్రీరామ మూర్తి ఆటో వర్కర్స్ యూనియన్లు, వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె భారీ ర్యాలీ ని విస్సన్నపేట బస్టాండ్ సెంటర్ నుండి అంబేద్కర్ సర్కిల్ వయా బస్టాం డ్ వరకు వందలాదిమందితో నిర్వహించడంతో విసన్నపేట పురవీధు లు ఎరుపెక్కాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని స్కీం వర్కర్స్ కు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కార్మిక సంక్షేమ బోర్డును పునర్దించాలని రవాణా ట్రాన్స్పోర్ట్ కార్మికుల చట్టం తీసుకురావాలని రైతులకు గిట్టుబాటు ధర చెల్లించాలని వ్యవసాయ కార్మికులకు 200 రోజులు పని దినాలు కల్పించాలని కోరుతూ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కార్మికులు బుద్ధి చెప్పుతారని నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ మండల కమిటీ మరియు ఎస్ఎఫ్ఐ మండల కమిటీ పాల్గొని మద్దతు తెలిపారు. సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా తాపీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు మర్రి బోయిన అప్పారావు, కార్యదర్శి పోతురాజు శ్రీనివాసరావు గౌరవ అధ్యక్షులు గంజినబోయిన రాము సిఐటియు మండల సెక్రెటరీ షేక్ బాషా, మురళి బంక కాను



సన్యాల్ ,అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు విజయనిర్మల, లక్ష్మీ కుమారి,పద్మ, ఆశ వర్కర్ యూనియన్ నాయకులు చిలకమ్మ,జయ శ్రీ, తిరుపతమ్మ,పంచాయతీ వర్కర్ యూనియన్ నాయకులు జమలయ్య, సుధాకర్, రైతు సంఘం నాయకులు పులిబల్ల ఏడుకొండలు, గద్దల రామకృష్ణ, యువజన సంఘం నాయకులు ఆడిమెల్లి కిషోర్,మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు వినుకొండ రంగా రాణి, కరెడ్ల ధనలక్ష్మి, రత్నకుమారి, టాటా ఏసీ ఓనర్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు అలవాల శ్రీనివాసరావు, చింతలచెరువు రాజు, గెద్దల బాలు, శ్రీరామమూర్తి ఆటో వర్కర్స్ యూనియన్ సత్తుపల్లి రోడ్డు అధ్యక్షులు మధు, గోనెల మురళి. మధ్యాహ్నభోజనం కార్మిక సంఘం, కాటా ముఠా యూనియన్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు సత్యనారాయణ, రుక్మి వివిధ కార్మిక సంఘం యూనియన్ నాయకులు పాల్గొన్నారు

## రేమల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్







**హనుమాన్ జంక్షన్,జూలై 9 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బుధవారం బాపులపాడు మండలంలోని రేమల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులు తింటున్న ఆహారాన్ని రుచి చూసి, వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఏం చదువుకుంటున్నావు, స్కూల్లో చదువు బాగా చెబుతున్నారా, భవిష్యత్తులో ఏమవుతావు, ప్రతిరోజు భోజనం బాగుంటుందా అని ఆరా తీస్తూ విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం ఆయన పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. ముందుగా జిల్లా కలెక్టర్, మాక్సిమస్ ఏఆర్పీ లిమిటెడ్ వారి సౌజన్యంతో పాఠశాలలో ఏర్పాటు చేసిన నూతన ఆర్వో ప్లాంట్, కంప్యూటర్ ల్యాబ్, భోజనశాలను ప్రారంభించారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు సహృదయంతో ముందుకు వచ్చిన మాక్సిమస్ ఏఆర్పీ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధి దేవినేని నవ్య రామ్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన ప్రధానోపాధ్యాయుల చాంబర్లో ఉపాధ్యాయులతో సమావేశమై శుక్రవారం పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లపై ఆరా తీశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆహ్వాన సందేశాలు పంపడం, ప్రోగ్రెస్ కార్డుల గురించి వాకబు చేస్తూ కార్యక్రమం రోజున ప్రతి విద్యార్థి కొత్త స్కూల్ యూనిఫాం ధరించాలని, సర్వేపల్లి రాధా కష్ణన్ స్కూల్ కిట్లు ఉండాలని ఆయన ఆదేశించారు. ఉదయం 9 గంటలకు నుంచి కార్యక్రమాలు ప్రారంభం కావాలని, కార్యక్రమంలో విద్యార్థుల ప్రగతిని తెలిపి, తల్లిదండ్రులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించాలని సూచించారు.

**కోకో పంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్..** మండలంలోని రేమల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సమీపంలో బెజవాడ ఏడుకొండలు అనే రైతు 14 ఎకరాల్లో సాగు చేస్తున్న కోకో పంటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పంట సాగుకు అయ్యే ఖర్చు, వచ్చే దిగుబడి, సమస్యలు తదితర వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు. మొక్క నాటిన రోజు నుంచి మూడు సంవత్సరాల తర్వాత పంట చేతికొస్తుందని, సాధారణ చాక్లెట్లతో పాటు యాంటీ డయాబెటిక్ చాక్లెట్ల తయారీ కంపెనీలకు అమ్ముతున్నట్లు రైతు కలెక్టర్ కు వివరించాడు. ఈ కార్యక్రమంలో గుడివాడ డివిజన్ ఆర్డీఓ జి బాలసుబ్రమణ్యం, తహసిల్దార్ మురళి కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లూథర్ పాల్, ఉద్యాన శాఖ అధికారిని జె జ్యోతి, ఏపీ ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ పార్థసారథి తదితరులు కలెక్టర్ తో పాటు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు**



**తిరువూరు,జూలై 9 (వార్తాప్రభ) :** తిరువూరు పట్టణ మండలఅధ్యక్షులు వార్డు అధ్యక్ష కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు నూతన కార్యవర్గ సభ్యులకు దిశనిర్దేశం చేశారు పేరుకే పదవులు కాకుండా బాధ్యతగా తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను జనంలోకి తీసుకెళ్తూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎన్నడూ లేని విధంగా వార్డు అధ్యక్షులు ఎక్కువ శాతం యువత ఎక్కువ ఉండడం సంతోషకరమని మున్ముందు పార్టీ బలోపేదానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన పట్టణ పార్టీ అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్ మాట్లాడుతూ ముందుగా నూతనంగా ఎన్నికైన వార్డు అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేశారు అందరం కలిసి సమైక్య నిర్ణయాలతో పార్టీని ముందుకు తీసుకెళ్లాలని ఏ సమస్యనైనా తన దృష్టికి తీసుకువచ్చి అందరూ కలిసి చర్చించి సమస్యలు ఎమ్మెల్యే గారి దృష్టిలో పెట్టి సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించుకొని పార్టీని ముందుకు తీసుకెళ్దామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ హుస్సేన్ తిరువూరు పట్టణం పార్టీ అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్ రావు ప్రధాన కార్యదర్శి పరిసె రామలింగేశ్వర రావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కందిమళ్ళ శేషగిరిరావు గారు తిరువూరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ కొలికపోవు నిర్మల కౌన్సిలర్ సురేంద్ర మూడు దుర్గారావు జీడిమల్ల సత్యవతి తిరువూరు ఎఎంసి డైరెక్టర్ చెడిగొండ సరస్వతి సీనియర్ నాయకులు గతం నాగేశ్వరావు మాదల హరిచరణ్ కిట్టు కంచి రఘు ప్రవీణ్ బాబి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి కొత్తపల్లి ఆనంద్ స్వరూప్ తిరువూరు పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు బొమ్మసాని ఉమామహేష్ తిరువూరు పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కామాల రామారావు తిరువూరు నియోజవర్గం బీసీ సెల్ అధ్యక్షులు పర్వతం శ్రీనివాసరావు తిరువూరు నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు గారు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మెగా పి టి ఎం 2.0 కి సర్వం సిద్ధం



**కృత్తివెన్ను,జూలై 9 (వార్తాప్రభ) :** మెగా పేరెంట్ టీచర్స్ మీట్ 2.0 రేపు జరుగనున్న కార్య క్రమం కోసం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు సర్వ సన్నదంగా ఉన్నదని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ అన్నారు. ఈ కార్య క్రమం కోసం తల్లి తండ్రులు అందరికీ ఆహ్వాన పత్రికలు అందజేయడం జరిగిందని ప్రధాన ఉపాధ్యాయుడు టి.ప్రసాద్ తెలియజేశారు. అలాగే పాఠశాలను సుందరంగా అలంకరించి,మామిడి తోరణాలతో, రంగురంగుల జండాలతో,కొబ్బరి ఆకులతో సుందరంగా అలంకరించి పండుగ వాతావరణాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని సూర్య ప్రకాష్ తెలిపారు. అలాగే రేపు జరుగనున్న మెగా పేరెంట్ టీచర్స్ మీట్ నందు తల్లితండ్రులందరి సమక్షంలో వారి వారి పిల్లల ప్రగతి నివేది కలు,వారి సామర్థ్యాల పై సమీక్ష నిర్వహి స్థామని,తదుపరి తల్లిదండ్రుల తో ఫోటోలు, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి,ఆపై పేరెంట్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలసి, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని అందరూ కలిసి చేస్తారని,అలాగే విద్యాకమిటీ చైర్మన్,సభ్యులు, గ్రామ పెద్దలు,డోనర్స్,ప్రోటోకాల్ ననుసరించి అందరినీ ఆహ్వానించడం జరిగిందని సూర్య ప్రకాష్ తెలిపారు.

## డిమాండ్ల సాధనకోసం నిరసన వ్యక్తం చేసిన ఏపీపీఎసీఎస్ అసోసియేషన్



**పెడన,జూలై 9 (వార్తాప్రభ) :** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం నాడు ఆంధ్రప్రదేశ్ పి ఎ సి ఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని కేడీసీసీ బ్రాంచ్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్యావుల రామాంజనేయులు మాట్లాడుతూ తమ డిమాండ్లను ఏకరువు పెట్టారు. ఉద్యోగులను బానిసలుగా మార్చే కార్మిక కోడ్లను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. తమకు హెచ్ ఆర్ పాలసీని అమలు చేయాలని కూడా కోరారు. ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాల వరకు పెంచాలని రోజువారి వేదంతో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్దీకరించాలని కూడా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యార్లగడ్డ వెంకట రామ్మోహన్ రావు ఆర్గనైజింగ్ సెక్రటరీ మెట్ల శ్రీనివాసరావు పెడన మండల శాఖ అధ్యక్షుడు నిమ్మగడ్డ భోగేశ్వర రావు ప్రధాన కార్యదర్శి కృష్ణ కుమారి గౌరవ అధ్యక్షుడు మట్టా రవి గుడిసేవ బ్రహ్మయ్య విన్నకోట వెంకటరత్నం ఏపీ టీబీ ఈఎఫ్ నాయకులు పంచల నరసింహారావు గోరు రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే గూడూరు లో కూడా సహకార ఉద్యోగులు తమ నిరసనను వ్యక్తం చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

## కార్మిక సార్వత్రిక సమ్మె




**తిరువూరు,జూలై 9 (వార్తాప్రభ) :** తిరువూరు ఏ ఐ టి యు సి మెడికల్ ఎంప్లాయిస్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్, యూనియన్ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ మధిర రోడ్డు మెయిన్ రోడ్డు మీదగా బస్ స్టాండ్ నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు నల్ల కార్మిక చట్టాలను రద్దుచేసి, 10 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, రైతులకు గిట్టుబాటు ధర స్వామినాథన్ సిఫారసు అమలు చేయాలని, స్మార్ట్ మీటర్ల విధానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను ఖండి స్తూ పలు డిమాండ్లతో నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి చిలుకూరు వెంకటేశ్వరరావు, ఎఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్కె మీరా కార్పెంటర్, ఏఐటీయూసీ నాయకులు మాలపాటి ఉదయ్, ఎస్కె సుభాని, నృ సింహాద్రి వనమాలి, పల్లపు మురళి ,సిఐటియు నాయకులు బి వెంకటేశ్వరరావు రవి ఎస్.వి భద్రం ప్రజాసంఘాల నాయకులు ఎస్ నాగేశ్వర్ రెడ్డి మేకల నాగేంద్రప్రసాద్ ఎస్ కుమారి పాల్గొన్నారు.

## వెండి బంగారు నగలను తనిఖీ చేసిన రాజమండ్రీ దేవాదాయ శాఖ అధికారులు



**హనుమాన్ జంక్షన్,జూలై 9 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం కు సంబంధించిన వెండి, బంగారు నగలను అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎండోమెంట్స్, జ్యూయలరి వెరిఫికేషన్ ఆఫీసర్ (రాజమండ్రి) వి.పల్లంరాజు గురువారం మధ్యాహ్నం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ దేవాలయంలోని వెండి బంగారు నగలకు ఇన్సూరెన్స్ చేశారా అని అడిగారు. లేదని ఈఓ యార్లగడ్డ శ్రీనివాస్ చెప్పటంతో వెంటనే ఇన్సూరెన్స్ చేయాలని ఆదేశించారు. బంగారం 233 గ్రాముల 410 మిల్లీ గ్రాములు ఉన్నట్లు, వెండి 34 కేజీల 446 గ్రాముల 300 మిల్లీ గ్రాములు ఉన్నట్లు ధృవీకరించారు. భక్తులు ఎవరు ఎటువంటి విరాళాలు ఇచ్చినా కంపల్సరీ దేవాదాయ శాఖ కు సంబంధించిన రసీదు ఇవ్వాలని అన్నారు. లేకుంటే భక్తులు ఇచ్చిన వెండి బంగారు నగల అన్యాక్రాంతం అయ్యే అవకాశం ఉందని పల్లంరాజు అన్నారు. దేవాలయంలో తప్పనిసరి సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ తనిఖీల్లో ఫౌండర్ ట్రస్టీ కాకాని అరుణ బాబు , తవ్వా పూర్ణచంద్రరావు, అర్చకులు చక్రావాధానుల సీతారామా రామాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్ రద్దు చెయ్యాలి



**కోడూరు,జూలై 9 (వార్తాప్రభ) :** కార్మిక వర్గాలను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్ ను వెంటనే రద్దు చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా కోడూరు వంతెన సెంటర్ నుంచి ప్రధాన సెంటర్ వరకు అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పారిశుధ్య కార్మికులు నిరసన ర్యాలీ నిర్వహించారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, టెండరు కార్మికులను పర్మినెంట్ చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పోలాబత్తిన మోహన్ రావు, మత్స్య కార్మిక సంఘం నాయకులు కోపనాతి తాతయ్య, మోహనకృష్ణ, రైతు సంఘ నాయకులు ఆవుల బసవయ్య, రేపల్లె యోగ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాలు సందర్భంగా గ్రామ దేవాలయాల వద్ద పటిష్ఠ ఏర్పాట్లు చేయండి

**డిప్యూటీ కమిషనర్ కు బిజెపి శ్రేణుల వినతి**



**శేరిలింగంపల్లి,జులై 9 (వార్తాప్రభ):**బోనాల పండుగ సందర్భంగా హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని గ్రామ దేవాలయాల వద్ద కనీస వసతుల గురించి,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మోహన్ రెడ్డి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది,గత సంవత్సరం బోనాల పండుగ సందర్భంగా అరకొర వసతులతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు,శాంతి నగర్,హుడా కాలనీ,గంగారం,మదీనా గూడ,హఫీజ్ పేట్ గ్రామం, ఆల్విన్ కాలనీ,ప్రజయ్ సిటీ,సాయి నగర్ లో గ్రామ దేవాలయాల పరిసరాలు శుభ్రపరచడం,దేవాలయం వద్ద మరియు పరిసర ప్రాంతాల్లో లైటింగ్ ఏర్పాటు చేయడం,దేవాలయాలకు వెళ్ళే రోడ్డు మరమ్మత్తు చేయాలి,దేవాలయాల వద్ద మంచి నీరు ఏర్పాటు చేయాలి,ముఖ్యంగా మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించే వరకు సంబంధిత అధికారులను, దేవాలయం వద్ద ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.మైహోమ్ జెవెల్ నుండి సరస్వతీ విద్య మందిర్ వరకు నూతన రోడ్డు ఏర్పాటులో నాణ్యత పాటించాలనీ, మంజీర పైపు లైన్ రోడ్డు మైహోమ్ జెవెల్ నుండి సరస్వతీ విద్య మందిర్ వరకు నూతన రోడ్డు ఏర్పాటులో కనీస నాణ్యత పాటించకుండా,రోడ్డు గుంతల్లో బిల్డింగ్ వేస్ట్ మెటీరియల్ వేసి, గుంతలను పూడ్చుటంతో,రోడ్డు నాణ్యత లేకుండా వేస్తే,కొన్ని రోజులకు రోడ్డు మొత్తం డ్యామేజ్ అవుతుందన్నారు,కావున సంబంధిత అధికారులచే పర్యవేక్షించి సమస్యని పరిష్కరించగలరని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి,మాజీ కౌన్సిలర్ రమణయ్య,డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు,బీజేపీ నాయకులు నరసింహ యాదవ్,రాజశేఖర్,లోకేష్,గోవింద్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు సేవించి అస్వస్థత

***బాధితులను నిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు***



**కూకట్ పల్లి, జూలై 9(వార్తాప్రభ):**కూకట్ పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆదేశాలనుసారం బుధవారం హైదర్ నగర్ డివిజన్ సీనియర్ నాయకులు సిందం శ్రీకాంత్, వెంకటేష్ యాదవ్,షేక్ షరీఫ్ ,ఎండి కలీంతో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు కలిసి బాధితులని పరామర్శించారు.ఈ సందర్భంగా రంగారావు నిమ్స్ వైద్యులతో మాట్లాడగా వారు 25 మంది ఐసీయూలో అడ్మిట్ ఉన్నారని వారి పరిస్థితి నిలకడగా ఉందని, కాకపోతే క్రియాటిన్ లెవెల్స్ 4 నుంచి 6 మధ్యలో ఉండటం ఆందోళనకరమని ఇద్దరికీ డయాలసిస్ జరుగుతుందని తెలియజేశారు. కేవలం మెరుగైన వైద్యం మాత్రమే కాదు బాధిత కుటుంబాలకి ,చనిపోయిన వారి కుటుంబాలకి కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని, ఇందుకు కారణమైనటువంటి వారి మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అంత మాత్రమే కాకుండా హాస్పిటల్లో అడ్మిట్ కానీ వారు అనేకులు ఉన్నారని, అలాంటి వారిలో ఇంట్లోనే మరణించిన హైదర్ నగర్ స్వరూప కూడా ఒకరని ఆయన తెలియజేశారు. బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## "మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి.

**- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి".**



**ఎల్బీనగర్ /వార్తప్రభ (జులై.9):**కల్వకుర్తి నియోజకవర్గంలో జూలై 11న రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి కలిసి రూ.189 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొట్ర గేట్ నుంచి కల్వకుర్తి వరకు నాలుగు వరుసల రహదారి, పట్టణంలో వంద పడకల ఆసుపత్రి, మాడుగులలో 30 పడకల ఆసుపత్రి, ఇతర రోడ్ల నిర్మాణాలకు భూమిపూజలు జరగనున్నట్లు పేర్కొన్నారు. అలాగే 220 కల్యాణ లక్ష్మి చెక్కులు, మహిళా సంఘాలకు రూ.6 కోట్ల బ్యాంకు రుణాల పంపిణీ వంటి కార్యక్రమాలు జరుగనున్నాయి. ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# 4లేబర్ కోడ్‌లను బేషరతుగా రద్దు చేయాల్సిందే!!

- కార్మిక వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలి
- 10 గంటల పని దినం ముమ్మాటికి శ్రమ దోపిడీ
- చట్టంతో సమ్మె చేసే హక్కును బొంద పెడతారా?
- కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టే మోడీ ప్రభుత్వం డౌన్ డౌన్
- టీబీజీకేఎస్ ప్రెసిడెంట్ మిరియాల రాజిరెడ్డి





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 9 (వార్తాప్రభ ప్రతినిధి)**4లేబర్ కోడ్‌లను బేషరతుగా రద్దు చేయాల్సిందే అని టీబీజీకేఎస్ ప్రెసిడెంట్ మిరియాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కార్మిక సంఘాలు ఇచ్చిన ఒకరోజు టోకెన్ సమ్మెకు మద్దతును తెలియజేస్తూ గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో మానవహారం చేపట్టారు. పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాజిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ..... కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలి అని అన్నారు. 10 గంటల పని దినం ముమ్మాటికి శ్రమ దోపిడీ అని తెలిపారు. చట్టంతో సమ్మె చేసే హక్కును బొంద పెడతారా? అని ప్రశ్నించారు. కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టే మోడీ ప్రభుత్వం డౌన్ డౌన్ అని తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడే మోడీ వంటి ప్రభుత్వంకు అతి త్వరలోనే ప్రజా క్షేత్రంలో చావు దెబ్బ తప్పదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు మాదాసు రామ్మూర్తి, వడ్డేపల్లి శంకర్, వాసర్ల జోసెఫ్, నూనె కొమరయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో సమ్మె గ్రాండ్ సక్సెస్!!

- కార్మిక సంఘాల పిలుపుకు సంపూర్ణ మద్దతు
- అధికారుల విజ్ఞప్తి భేఖాతరు
- ఒక్క మాటపై నిలిచిన కార్మికులు, సంఘాలు
- కలిసికట్టుగా పోరాటం చేసిన తీరుపై ప్రశంసలు




**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 9 (వార్తాప్రభ ప్రతినిధి)**సింగరేణిలో సమ్మె గ్రాండ్ సక్సెస్ అయింది. కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుకు సింగరేణి ఆర్జీవన్ ఏరియా పరిధిలోని కార్మికులు సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఒకరోజు టోకెన్ సమ్మె నేపథ్యంలో బుధవారం విధులకు హాజరుకాకుండా తమ డిమాండ్లను వినిపించారు. ఒకరోజు సమ్మెతో సంస్థకు నష్టం వాటిల్లుతుందని, లక్ష్యసాధనలో వెనుకడుగు వేయడం జరుగుతుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ కార్మికులు కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుకు దూరంగా ఉండి, సమ్మెలో పాల్గొనవద్దని అధికారులు ఇచ్చిన పిలుపును భేఖాతరు చేశారు కార్మికులు. ఒక్క మాటపై నిలిచిన కార్మికులు, సంఘాలు ఈ యొక్క టోకెన్ సమ్మెతో కేంద్ర ప్రభుత్వం దిగివస్తుందని తమ భరోసాను వినిపిస్తున్నారు. కలిసికట్టుగా పోరాటం చేసిన తీరుపై ప్రశంసలు అందుకోవడం కొస మెరుపు.

# సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న సీపీఐ,ఏఐటీయూసీ సంఘ నాయకులు

**కార్మికుల హక్కులు హరించడమే - భూక్య దస్రు నాయక్**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 09 (వార్తాప్రభ)**,సుజాతనగర్, దేశవ్యాప్త పిలుపులో భాగంగా సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న సుజాతనగర్ మండల సీపీఐ,ఏఐటీయూసీ సంఘ నాయకులు అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మండల కార్యదర్శి భూక్య దస్రు నాయక్ మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ, దేశ సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతున్న కేంద్ర ప్రభుత్వంపై నిరసనగా సార్వత్రిక సమ్మె చేయడం జరుగుతుందని అన్నారు కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించడమే లక్ష్యంగా కోడ్ లను రూపొందించిందని తెలిపారు ఈ కార్యక్రమంలోసీపీఐ జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు కుమారి వీర హనుమంతరావు , రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి పాపారావు సీపీఐ మండల సహాయ కార్యదర్శి పొదిల శ్రీను ,ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్ ,మాజీ ఎంపీటీసీ మూడు గణేష్ , రైతు సంఘం మండల అధ్యక్షులు భూక్య మదన్ సింగ్ , రైతు సంఘం జిల్లా నాయకులు తాళ్లూరి ధర్మారావు ,సీపీఐ మండల నాయకులు దండు నాగేశ్వరావు , బొడ్డు కేశవరావు వీర్ల దుర్గాప్రసాద్ కుమారి కృష్ణ దొడ్డ వెంకన్న భూక్య రవి ,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు

# ప్రతి సంక్షేమ పథకంను మహిళలు సద్వినియోగపరచుకొని ఆర్థికంగా ఎదగాలి

- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి,జులై 9 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ లోగల కార్పొరేటర్ వార్డ్ కార్యాలయంలో వార్డ్ లెవెల్ స్వయం సహాయక సంఘాల వారి ప్రత్యేక సమావేశంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాలకు రావాల్సిన వడ్డీ లేని రుణాలను 2023-2024 మరియు 2024-2025 సంవత్సరానికి గాను ప్రభుత్వం త్వరలో జమ చేయనున్నందున మహిళా సమైక్య సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.సర్కిల్ పరిధిలో మంజూరైనటువంటి వడ్డీ లేని రుణాల చెక్కులను త్వరలోనే నియోజకవర్గం వారీగా పంపిణి కార్యక్రమం చేపడతామని అన్నారు.ప్రతిఒక్క మహిళా స్వయం సహాయక సంఘాలలో చేరి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలతో పాటు ఆర్థికంగా ఎదగడానికి బ్యాంకుల ద్వారా రుణాల సదుపాయం పొంది అభివృద్ధి చెందాలని సూచించారు.ప్రతి నెల బ్యాంకు వారు నిర్ధారించిన సమయంలోపే రుణాలు చెల్లించుకోవాలని లేదంటే రుణాలకు అర్హత కోల్పోతారని సూచించారు. అనంతరం దోమల వలన కలిగే ఆరోగ్య సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్,ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగమల్లేశ్వరి,కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీకాంత్,శేరిలింగంపల్లి వార్డ్ లెవెల్ సమైక్య అధ్యక్షురాళ్లు,ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన తిరుపతమ్మ ను అభినందించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట జులై 9 (వార్తప్రభ)** కర్ణాటక రాష్ట్రం, దావనగిరిలో గత నెల 23 వ తేదీ నుంచి జరిగిన జాతీయ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించిన జగ్గయ్యపేట చెరువు బజారు నకు చెందిన ఎం. తిరుపతమ్మ జూనియర్ బాలికలు విభాగంలో ఓవరాల్ పసిడి పథకాన్ని కైవసం చేసుకుంది. 63 కేజీల కేటగిరిలో తలపడి స్క్వాడ్ లో 202.5 కేజీలు, బెంచ్ ప్రెస్ లో 105 కేజీలు, డెడ్ లిఫ్టులో 185 కేజీలతో మొత్తం 492.5 కేజీల బరువు ఎత్తి ఓవరాల్ ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తిరుపతమ్మకు మెడల్స్, సర్టిఫికెట్ అందజేసి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మైనేని రాధాకృష్ణ, మల్లెల కొండయ్య, గాలం శ్రీను, గుమ్మ వెంకటేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాందాస్ గౌడ్ నియామకం



**కూకట్ పల్లి, జూలై9 (వార్తాప్రభ)** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ చెందిన పి. రాందాస్ గౌడ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. తనపై నమ్మకంతో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు రాందాస్ గౌడ్ కాంగ్రెస్ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్న నాకు టీపీసీసీ గుర్తించి ఈ పదవి ఇవ్వడం సంతోసంగా ఉందన్నారు. పార్టీ బలోపేతానికి ఎల్ల వేళలా కృషి చేస్తానన్నారు. నాకు ఈ పదవి రావటానికి కృషిచేసిన పిసీసీ అధ్యక్షులు మరియు రాష్ట్ట,జిల్లా నాయకులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియాజేశారు.

## జాతీయ రైఫిల్ , పిస్టల్ షూటింగ్ పోటీలకు ఎంపికైన వెన్నెల ఫౌండేషన్ చైర్మన్ కిషోర్



**కుత్బుల్లాపూర్ జూలై 9 (వార్తాప్రభ)** : వెన్నెల ఫౌండేషన్ చైర్మన్ కిషోర్ జనవరి నెలలో గచ్చిబౌలి లోని తెలంగాణ షూటింగ్ రేంజ్ లో చేరి స్టేట్ హెడ్ కొచ్ వారణాసి సందీప్ కుమార్ దగ్గర రైఫిల్ %ుఁ% పిస్టల్ షూటింగ్ నేర్చుకోవడ%శీ% జరిగింది. జూన్ 21 ను%శీ%డి జూన్ 30 వరకు గచ్చిబౌలి షూటింగ్ రేంజ్ లో జరిగిన 11వ తెలంగాణ రాష్ట్ర రైఫిల్ %ుఁ% పిస్టల్ పోటీలలో సీనియర్ పురుషుల వ్యక్తిగత విభాగంలో 10 %ుఁ% 50 మీటర్ల (.22 బుల్లెట్) 50 మీటర్ల ప్రోన్ (.22 బుల్లెట్) ఈవెంట్‌లో పాల్గొని రాష్ట్ర అర్హత స్కోరులను సాధించి సౌత్ జోన్, ఓపెన్ నేషనల్, ప్రీ-నేషనల్ కాంపిటీషన్స్ కి అర్హత సాధించాడు. 135 ఓపెన్ ఇండియా కాంపిటీషన్ రైఫిల్ %ుఁ% పిస్టల్ ఈవెంట్‌లు త్రిశూల్ షూటింగ్ రేంజ్,డెహ్రాడూన్, ఉత్తరాఖండ్ లో ఈ నెల జులై 1 వ తారీకు నుండి 10 వరకు జరిగిన పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరుపున జూలై 8 న సీనియర్ పురుషుల వ్యక్తిగత విభాగంలో లో కిషోర్ 50 మీటర్ల పిస్టల్ (.22 బుల్లెట్) ఈవెంట్ పోటీలో పాల్గొని 40 నిమిషాల్లో 30 బుల్లెట్లు కాల్చగా ఒక బుల్లెట్‌కి 10 మార్కుల చొప్పున 300 గాను జాతీయ ఎన్నికల స్కోర్ 248 ని సాది%శీ%చి డిసెంబర్ నెలలో ఢిల్లీలో జరగబోయే నేషనల్ కాంపిటేషన్ కి తెలంగాణ తరుపున ఎంపికయ్యారు. భారతదేశం నలుమూలల నుండి 50 మీటర్ల పిస్టల్ షూటింగ్‌లో మొత్తం 300 మంది పాల్గొనగా వారిలో 20 మంది మాత్రమే జాతీయ స్థాయికి అర్హత సాధించారు. తెలంగాణ రాష్ట్రం నుండి ముగురు ఎంపికయ్యారు, వారిలో కిషోర్ కూడా ఒకరు.

## రానున్న రోజులలో బీసీలకు తగ్గ ప్రాధాన్యత

**ప్రముఖ సామాజికవేత్త మిర్యాల ప్రీతం**



**శేరిలింగంపల్లి,జులై 9 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం బీసీ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సభ ను జయప్రదం చేయాలనీ ప్రముఖ సామాజిక వేత్త, మిర్యాల చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మిర్యాల ప్రీతం అన్నారు. రానున్న రోజుల్లో బీసీ కులాలకు తగిన ప్రాధాన్యత ఉంటుందనీ,42 శాతం రిజర్వేషన్ అమలు కు ప్రభుత్వాలు కృషి చేయాలనీ,అందుకు తామంతా ఐక్యమత్యంగా ఉన్నామని తెలిపారు.సభ విజయ వంతానికి తమ వంతు ఆర్థిక సాయం అందజేశారు.ఇకముందు కూడా అండగా ఉంటామని,బీసీ రాజ్యాధికారం దిశగా కృషి చేయాలనీ పేర్కొన్నారు.ఒక కార్యాచరణ రూపొందించి,ఆ దిశగా పని చేయాలనీ,అందరూ కలిసి కట్టుగా ఉంటూ హక్కుల సాధనకు పోరాటం చేయాలనీ కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టి బీసీల అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్,ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## భారతీయ విద్యార్థులకు ఇదో హెచ్చరికా?

అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే భారతీయ విద్యార్థులకు ఇది కొంత ఆందోళన కలిగించే వార్త. గత సంవత్సరంతో పోలిస్తే, ఈ ఏడాది మార్చి నుండి మే మధ్యకాలంలో ఎఫ్-1 ) విద్యార్థి వీసాల జారీలో 27 శాతం భారీ తగ్గుదల నమోదైనట్లు అమెరికా విదేశాంగ శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ తగ్గుదల కరోనా మహమ్మారి సమయంలో జారీ అయిన వీసాల సంఖ్య కంటే కూడా తక్కువగా ఉండటం గమనార్హం.సాధారణంగా, అమెరికాలో ఆగస్టు/సెప్టెంబర్‌లో విద్యా సంవత్సరం ప్రారంభమవుతుంది. దీనికి అనుగుణంగా మార్చి నుండి జూలై మధ్యకాలం వీసా దరఖాస్తులకు కీలక సమయంగా పరిగణించబడుతుంది. అయితే ఈ సంవత్సరం ప్రారంభంలోనే గణనీయమైన తగ్గుదల కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. 2024 మార్చి%-%మే మధ్య కేవలం 9,906 వీసాలు మాత్రమే జారీ అయ్యాయి. 2023లో ఇదే కాలంలో 14,987 వీసాలు జారీ అయ్యాయి. 2022లో 10,894 వీసాలు జారీ అయ్యాయి. కరోనా సమయంలో కూడా: ఈసారి జారీ అయిన సంఖ్య కంటే ఎక్కువగా వీసాలు మంజూరయ్యాయి. ఈ గణాంకాలు భారతీయ విద్యార్థుల వీసా జారీ ప్రక్రియలో అనూహ్యమైన మార్పులను సూచిస్తున్నాయి. 2023-2024 విద్యా సంవత్సరానికి అమెరికా వెళ్లిన అంతర్జాతీయ విద్యార్థుల్లో భారతీయులే అగ్రస్థానంలో నిలిచినా, ఈ ఏడాది వీసాల జారీలో కొన్ని అంశాలు ప్రభావం చూపాయి. అమెరికాలోని పలు విశ్వవిద్యాలయాల్లో పాలస్తీనాకు మద్దతుగా జరిగిన ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై అధికారులు చర్యలు తీసుకోవడం, కొందరి వీసాలను రద్దు చేయడం భారతీయ విద్యార్థుల్లోనూ ఆందోళన రేకెత్తించింది. మే 27 నుండి జూన్ 18 వరకు సుమారు రెండు వారాల పాటు అమెరికా వీసా దరఖాస్తులను తాత్కాలికంగా నిలిపివేయడం వెనుక "సోషల్ మీడియా వెట్టింగ్" పేరుతో భద్రతా తనిఖీలను కఠినతరం చేయడమే ప్రధాన కారణం. ఇది వీసా అపాయింట్‌మెంట్లను దాదాపు నిలిపివేసింది. రాబోయే అమెరికా ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ తిరిగి అధికారంలోకి వస్తారనే ఊహాగానాలు కూడా ఒక కారణం. గతంలో ఆయన ప్రభుత్వంలో తీసుకున్న విద్యార్థి వ్యతిరేక విధానాలు గుర్తుకు రావడం కొంతమంది విద్యార్థులను తమ ప్రణాళికలను పునరాలోచించుకునేలా చేసింది.ఈ పరిణామాలపై స్పందించిన అమెరికా అధికారులు, "వీసా ప్రక్రియలో జాతీయ భద్రతకు అత్యధిక ప్రాముఖ్యత ఉంది. దరఖాస్తుదారులు వీలైనంత త్వరగా అపాయింట్‌మెంట్ కోసం అప్లై చేయాలి. ఇప్పటికే నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాల షెడ్యూలింగ్ ప్రారంభించాం" అని పేర్కొన్నారు. అమెరికా ప్రయాణం కోసం ప్రయత్నిస్తున్న వారు వెంటనే తమ అపాయింట్‌మెంట్లను తనిఖీ చేసుకోవాలని, వీసా ప్రక్రియ పూర్తిగా 'వెట్టింగ్' ఆధారంగానే కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.

గణాంకాలు భారతీయ విద్యార్థులకు ఒక రకంగా హెచ్చరికగానే భావించవచ్చు. గతేడాది కంటే తక్కువ సంఖ్యలో వీసాలు జారీ కావడానికి అనేక కారణాలు ఉన్నప్పటికీ, విద్యార్థులు ముందస్తు ప్రణాళిక, దరఖాస్తును సరిగ్గా నింపడం, అన్ని నిబంధనలను పాటించడం వంటి విషయాలపై దృష్టి సారించడం ముఖ్యం. ఆలస్యం చేయకుండా వీసా కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవడం మేలని నిపుణులు సూచిస్తున్నారు. భద్రతా తనిఖీలు కఠినతరం అయినందున, వీసా ప్రక్రియకు సాధారణం కంటే ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంది కాబట్టి, సకాలంలో దరఖాస్తు చేయడం ద్వారా అవాంతరాలను నివారించవచ్చు.

## వృద్ధాశ్రమంలో డిఎన్ఆర్ పుట్టినరోజు వేడుకలు.

**సింగంశెట్టి రాము ఆధ్వర్యంలో వృద్ధులకు వస్త్రదానం,అన్నదానం.**



**కైకలూరు జులై 9 (వార్తా ప్రభ)**ఏలూరు జిల్లా వైఎస్ఆర్పిపి అధ్యక్షులు,కైకలూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని ఈరోజు మధ్యాహ్నం కైకలూరు మండల పార్టీ అధ్యక్షులు సింగంశెట్టి రాంబాబు(రాము) ఆధ్వర్యంలో వైయస్ఆర్సీపీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు,నాయకులు, డిఎన్ఆర్ అభిమానులు కైకలూరు మండలం తామరకొల్లులో మదర్ థెరిస్సా వృద్ధాశ్రమంలో వృద్ధులకు వస్త్ర దానం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## అమూల్యమైన అక్షరాలు




నేర్చుకో అక్షరాలు
మార్చుకో తలరాతలు
అజ్ఞానము తొలగితే
బాగుపడును జీవితాలు
విలువైన అక్షరాలు
అభివృద్ధి సోపానాలు
ఈ సభ్య సమాజంలో
పెంచునోయ్ మర్యాదలు
తరుమునోయ్ దారిద్ర్యము
పోగొట్టునోయ్ దాస్యము
అక్షరాలు నమ్మితే
ఎక్కించును అందలము
అక్షరాలు మహోన్నతము
వెలిగించును జీవితము
అసమానతలు పోగొట్టి
వృద్ధి చేయు సంస్కారము

**గద్వాల సోమన్న,**
**9966414580**

# భవానిపురంలో 42 ప్లాట్స్ యజమానులకు న్యాయం జరిగేలా చేస్తా

- అన్ని డిపార్ట్మెంట్ ఉన్నతాధికారుల వద్దకు బాధితులను తీసుకెళతా
- 42 ప్లాట్స్ బాధితులు తరుపున తెరపైకి వచ్చిన మాజీ ఎమ్మెల్యే జాలీల్ ఖాన్





**విజయవాడ పశ్చిమ జూలై 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ భవానీపురం కరెంటు ఆఫీస్ దగ్గర రోడ్డులో ప 42 కుటుంబాలు వారం రోజులుగా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. రాజకీయ పార్టీల నాయకులు వస్తున్నారు. బాధితుల నిరసన దీక్ష కి సంఘీభావం ప్రకటిస్తున్నారు.పెద్ద వాళ్ళతో అంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళుతామని హామీలు గుప్పించిన ఆశలు రేపెడుతున్నారేగాని వారి సమస్యలను పరిష్కారం ఓ కొలిక్కి రావడంలేదు. ఫోటోలకు ఫోజులు పేపర్లు లో వార్తలు అచ్చవ్వడం అంతే జరుగుతుంది. బాధితుల్లో వైసీపీ గాలిలో పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ఓ వ్యక్తి ఓటర్లు ""మనస్సుని దోసుకొన్న ఓ దొంగ""కుటుంభం నుండి కూడా ఓ కార్పొరేటర్ భర్త కూడా ఇక్కడ బాధితుడే..ఐతే రాజకీయ చదరంగంలో ఎవ్వరు ఏ గడుల్లోకి దూకుతారో తెలియని నేటి పరిస్తితుల్లో కూడా ఆ వ్యక్తి వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, మాజీ మంత్రి వెలంపల్లి ""మనస్సులు దోచుకున్నర దొంగలా"" ముద్ర వేసుకున్నాడు.ఆయన తో పాటుగా మరో 41 మంది జీవితాల్లో కల్లోలం సృష్టించిన మహా నగరంలో మాయగాళ్ళు బారినుంచి బాధితులను అందుకోడానికి నేనున్నానంటూ మాజీ ఎమ్మెల్యే జాలీల్ ఖాన్ నేడు తెరపైకి వచ్చారు.తమకు నాయ్యం జరగకపోతే ఆత్మహత్య చేసుకుంటాం అంటున్న 42 మంది ఫ్లాట్ ఓనర్స్ తరుపున ఆయన తన సీనియార్టీని,అనుభవాన్ని, తమకున్న పరిచయాల్ని అన్నింటినీ ఉపయోగించే దిశగా అడుగులు వేస్తున్నట్టు జాలీల్ ఖాన్ ""వార్తా ప్రభ దినపత్రిక"" ప్రతినిధితో తెలిపారు. మున్సిపల్ కమిషనర్, పోలీసు కమిషనర్, జిల్లా కలెక్టర్, డి జీ పి ల వద్దకు బాధితుల ప్రతినిధులను తానే స్వయంగా తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన అన్నారు.గతంలో తమ సమస్యలు పరిష్కరించాలనిడిప్యూటీ సీఎం, నారా లోకేష్, కమీషనర్, స్థానిక ఎమ్మెల్యే సుజనా చౌదరి దగ్గరకు వెళ్లిన ఫలితం శూన్యం మని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తుండగా ఎడారిలో ఒయాసిస్సు లా జాలీల్ ఖాన్ భరోసా బాధితులకు కొంత వూరట కల్పించింది.2001 నుండి చట్టప్రకారం రిజిస్ట్రేషన్, ఇంటిపన్ను, నీటిపన్ను, విద్యుత్ సరఫరా తదితర చౌకర్యాలు కలిగున్న తమకు 24 ఏళ్ళ తరువాత ఇద్దరు "మహా" నగరంలో మాయగాళ్లు ఇద్దరు వ్యక్తులు ఇబ్బందులు పెడుతున్నారని ""హరి హర మహదేవ"" ఇదేం బాధలయ్య అంటూ బాధితులు అల్లాడుతున్నారు.తమకు న్యాయం జరగకపోతే ఆత్మహత్య కు సిద్ధమంటున్నారు. తంగా రవికుమార్ ,రమణ రెడ్డి మురళీకృష్ణ ,గోదావరి బాబు, నాగరాజు, పూర్ణ ల నాయకత్వం లో బాధితులకు న్యాయం చేయాలని వారం రోజులు నుండి నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు.జాలీల్ ఖాన్ ద్వారా నైనా న్యాయం జరుగుతుందని వారు ఆశగా ఎదురు చూస్తున్నారు.

# పేద విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలు తోడ్పాటు ఇవ్వాలి

**సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్**





**విజయవాడ పశ్చిమ, జూలై 9 : (వార్తా ప్రభ ప్రతినిధి)**నగరపాలక సంస్థ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలు ఆర్థికంగా తోడ్పాటు ఇవ్వాలని ప్రముఖ సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం భవానీపురంలోని ఆకుల రాజేశ్వరరావు రోడ్డు లో ఉన్న శ్రీ కనమర్లపూడి సుబ్బారావు నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ ఫౌండేషన్ వారు అందజేసిన పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం స్వచ్ఛంద సంస్థలు తగిన రీతిలో సహకారం అందించడం అవసరమని అన్నారు. విద్యార్థులకు పుస్తకాలు అందజేసిన కృష్ణా జిల్లా లారీ ఓనర్స్ ఫౌండేషన్ కార్యవర్గాన్ని ఆయన అభినందించారు. గతంలో తాము తమ తండ్రి ఆకుల రాజేశ్వరరావు పేరిట ఈ స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు, పాదరక్షలు అందజేసినట్లు ఆకుల శ్రీనివాస్ చెప్పారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, చక్కగా చదివి మంచి ప్రయోజకులు కావాలని పిల్లలకు దీవెనలు అందజేశారు. విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వై. సుజనా చౌదరి పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. అలాగే సుజనా ఫౌండేషన్ ద్వారా తమ సొంత నిధులతో పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు సుజనా చౌదరి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ మాట్లాడుతూ పిల్లలు చక్కగా చదివి ఎదగాలని అన్నారు. శాసనసభ్యులు సుజనా చౌదరి తమ సుజనా ఫౌండేషన్ ద్వారా పశ్చిమ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. మాజీ కార్పొరేటర్ ముప్పా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్పొరేషన్ స్కూళ్లలో చదివే విద్యార్థులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి చేస్తున్న సామాజిక సేవలు ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మిస్ట్రెస్ హెచ్.అనసూర్య , టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లోర్ పెయింటింగ్ కాంపిటీషన్ లో పాల్గొని నగదు బహుమతులను గెలుచుకోండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం**



**విజయవాడ పశ్చిమ జూలై 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఫ్లోర్ పెయింటింగ్ కాంపిటీషన్లో పాల్గొని, నగరంలోని పర్యాటక ప్రదేశాన్ని సుందరీకరించమని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. బుధవారం ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో ఫ్లోర్ పెయింటింగ్ కాంపిటీషన్లో ప్రజల భాగస్వాములు కావాలని ప్రకటన ద్వారా తెలిపారు.ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశా ఆదేశాల మేరకు, స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా, నగరంలోని ప్రధాన పర్యాటక ప్రదేశం అయిన బర్మ్ పార్క్ ను సుందరీకరించే దిశగా, ఫ్లోర్ పెయింటింగ్ కాంపిటీషన్ లో భాగస్వాములు కావాలని నగరంలోని ప్రజలకు కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ పెయింటింగ్ కాంపిటీషన్లో రెండు కేటగిరిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు మొదటి కేటగిరిలో 12 సంవత్సరాల కంటే ఎక్కువగా ఉన్నవారు నేలపైన పెయింటింగ్లు వేయగా 12 సంవత్సరాల కంటే తక్కువ వయసుగల పిల్లలు డ్రాయింగ్ షేప్ ల పైన డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నారని అన్నారు. ఫ్లోర్ పెయింటింగ్ కు నగదు బహుమతులుగా మొదటి బహుమతి పదివేల రూపాయలు రెండవ బహుమతి 7500 రూపాయలు మూడో బహుమతి 5వేల రూపాయలు 4వ బహుమతి 3000 రూపాయలు మరియు వెయ్యి రూపాయల కన్సోలేషన్ బహుమతులు ఐదు ఉన్నాయని తెలిపారు. రెండో క్యాటగిరి అయిన 12 సంవత్సరాల లోపు పిల్లలకు డ్రాయింగ్ కాంపిటీషన్లో ట్రోఫీ బహుమతులు ఉన్నాయని తెలిపారు. ఫ్లోర్ పెయింటింగ్ మరియు డ్రాయింగ్ కాంపిటీషన్లో పాల్గొనేందుకు 7075196840 కు దరఖాస్తు చేయవలసిందిగా వెల్లడించారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ఉంటాయని తెలిపారు.

# క్యాంపు కార్యాలయంలో చేతి కర్రలు పంపిణీ చేసిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని



**విజయవాడ పశ్చిమ జూలై 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పక్షవాతంతో నడవలేక ఇబ్బంది పడుతున్న ఇద్దరు బాధితులకు ఎంపీ కేశినేని శివనాథ్ పశ్చిమ నియోజకవర్గం గణపతి రావు రోడ్డు లో గల ఎంపీ క్యాంపు కార్యాలయంలో బుధవారం చేతి కర్రలు పంపిణీ చేశారు. పక్షవాతానికి గురైన 51 వ డివిజన్ కి చెందిన పొలుసు నాని , 47వ డివిజన్ కి చెందిన ఎరుపల్లి నారాయణమ్మలకు చేతి కర్రలు ఎంపీ కేశినేని శివనాథ్ అందజేశారు. పక్షవాతంతో బాధపడుతూ రాలేకపోయిన ఎరుపల్లి నారాయణమ్మ తరుపున ఆమె భర్త రామారావు కి చేతి కర్ర అందజేయటం జరిగింది. పేద ప్రజలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా వుంటుందని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు ఆర్.మాధవ, క్లస్టర్ ఇంచార్జి సుఖాసీ కిరణ్ , 51వ డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ కుంచం దుర్గారావు 47వ డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ నాగోతి రామారావు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో పని బారెడు భత్యం మూరెడు

***డిమాండ్లు పరిష్కరించాలని ఎమ్మార్వోకి వినతి పత్రం ఇస్తున్న అంగన్వాడీలు***





**చేజర్ల జూలై 09 (వార్తాప్రభ)** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం చేజర్ల మండలం ఏసీడీఎస్ అంగన్వాడి కార్యకర్తలు మరియు హెల్పర్లు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు తమని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి నెలకు 26,000 రూ వేతనం ఇవ్వాలంటూ అలాగే బాల సంజీవని పోషన్ ట్రాక్ యాప్ లను కుదించి ఒకే యాప్ గా నిర్వహించాలని ఇళ్ల స్థలాలు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని పని భారాన్ని తగ్గించాలని పనికి తగ్గ వేతనం ఇవ్వాలంటూ మండల తహశీల్దారు కార్యాలయంలో వారి డిమాండ్లు పరిష్కరించాలని వినతి పత్రం అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో చేజర్ల మండలం అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు.

## తైక్వాండో ఛాంపియన్ షిప్ పోస్టర్ ఆవిష్కరించిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ పశ్చిమ జూలై 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 10వ నేషనల్ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్ షిప్-2025 పోస్టర్ ను ఏసీఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో బుధవారం ఆవిష్కరించారు. ది కృష్ణ డిస్ట్రిక్ టైక్వాండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ సహకారంతో 10వ నేషనల్ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్ షిప్ కాంపిటీషన్స్ జూలై 25 నుంచి జూలై 27 వరకు పటమట హైస్కూల్ రోడ్డులో గల చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ కు అసోసియేషన్ సెక్రటరీ ఎల్.శివ భాస్కర్ వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొప్పన భవకుమార్, కార్యవర్గ సభ్యులు వి. రాము, పి.సంపత్, ఎస్. రంజిత్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మాధవ్ బాధ్యతల స్వీకరణ మహోత్సవానికి భారీగా హాజరైన పశ్చిమ బీజేపీ శ్రేణులు





**విజయవాడ పశ్చిమ జూలై 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏపీ బీజేపీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన పోకల వంశీ మాధవ్ బాధ్యతల స్వీకరణ మహోత్సవానికి ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ ఆధ్వర్యంలో పశ్చిమ బీజేపీ శ్రేణులు భారీగా హాజరయ్యారు. తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద నుంచి సూర్యారావుపేటలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వరకు ర్యాలీలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భారత్ మాతాకీ జై అంటూ , మాధవ్ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. మహిళలు, యువత, బీజేపీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు పండుగ వాతావరణం లో మాధవ్ కి ఘన స్వాగతం పలికారు. ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ ఆధ్వర్యంలో జరిగిన భారీ ర్యాలీలో మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీ, బీజేపీ నేతలు పైలా సోమి నాయుడు, పైలా సురేష్, బెవర మురళి, రెడ్డి పల్లి రాజు, యలకల అనిల్, పోతిన భేసు కంటేశ్వరుడు, సత్యసాయి ప్రసాద్, లింగాల అనిల్, దొడ్ల రాజా, గన్నవరపు శ్రీనివాసరావు, దేవున హరిప్రసాద్, పగడాల కృష్ణ, కోలపల్లి గణేష్, అవ్వారు బుల్లబ్బాయి, వై విశ్వేశ్వరరావు, కందుల సుబ్రహ్మణ్యేశ్వరరావ్, నున్న కృష్ణ, బెన్నా బత్తుల సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

## పాతపాడులో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**అన్నదాత సుఖీభవకి నమోదు చేసుకోండి**



**చేజర్ల జూలై 09 (వార్తాప్రభ)** పాతపాడు చేజర్ల గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి పి.హిమబిందు నిర్వహించారు. అనంతరం వరి పంటను పరిశీలించారు.ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు సాగు చేస్తున్న పంట పొలాలుకు పంట నమోదు చేయించుకోవలసిందిగా తెలియపరిచారు.అదేవిధంగా క్రాప్ ఇన్సూరెన్స్ చేసుకోవాలని అన్నదాత సుఖీభవకి అర్హులై ఉండి లిస్టులో పేరు లేని ఎడల పట్టాదారు పాసుబుక్ కి ఆధార్ కార్డు లింక్ చేసుకుని రైతు సేవా కేంద్రంలో జులై 13వ తేది వరుకు పొడిగించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ సుజాత విఏఏలు మమత కౌసల్య మరియు రైతులు పాల్గొన్నారు.

# పదవులను ఆశిస్తున్న జనసేన ఆశావహుల్లో అసహనం

● ఒకటి రెండు రోజుల్లో ఖరారు కానున్న బ్యాంక్ కొలువులు....??

**పెడన,జూలై 9 (వార్తాప్రభ) :** పార్టీ కోసం కష్టపడ్డ నాయకులు కార్యకర్తలు పదవులు ఆశించడం సహజం. అది ఏ పార్టీ అయినా కావొచ్చు. ఆశించడం ఆశ పెట్టుకోవడం కామన్. కూటమి ప్రభుత్వం లో మూడు పార్టీలు ఉన్నాయి. పదవుల పంపకం విషయంలో మీకు ఇన్ని మాకిన్ని అని ఎపుడో డిసైడ్ చేసుకున్నారు. అనుకున్న విధంగానే ఎలాంటి వివాదాలు లేకుండా నీటి సంఘాలు అయిపోయాయి.. ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోని పిఎసిఎస్ ల వంతు వచ్చింది. టీడీపీ ఇప్పటికే సింగిల్ పర్సన్ ఉన్నచోట కొంతమందికి పదవులను అప్పగించింది. జనసేన విషయానికి వచ్చేటప్పటికి నియోజకవర్గం లో ఏ ఒక్కరికి పదవిని ప్రకటించలేదు. దీంతో ఆ పార్టీ నాయకులు కొంత అసంతృప్తికి అసహనానికి గురయ్యారు. ఒక్కొక్క బ్యాంకు నుంచి రెండు లేక మూడు పేర్లు అధిష్టానానికి వెళ్లినట్లుగా తెలిసింది. సింగిల్ పర్సన్ ప్రతిపాదనలు చాలా తక్కువగా ఉన్నట్లు సమాచారం. ఈ ఇద్దరు ముగ్గురు నుంచి ఒక పేరుని ఖరారు చేయవలసి ఉంది. ఈ సమస్యను పరిష్కరించే బాధ్యత విజయవాడ నగరానికి చెందిన రాష్ట్రస్థాయి నాయకునికి జనసేన అధిష్టానం అప్పగించింది. ఆయన విదేశాలకు వెళ్లి వున్నారు. బుధవారం నాడు స్వదేశానికి వచ్చినట్లుగా తెలిసింది. ఆయన సమక్షంలో ఈ పదవుల పంపిణీ పంచాయతీని ఒక కొలిక్కి తీసుకురావడానికి ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. రెండు రోజుల్లో జనసేన లిస్టు కూడా విలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి. నియోజకవర్గంలో ఉన్న రెండు మార్కెట్ యార్డ్ లకు గాను బంటుమిల్లి ఇప్పటికే ప్రకటించేసారు. జనసేనకు కేటాయించిన పెడన యార్డ్ ప్రకటించవలసివుంది.

# కృత్తివెన్ను మండలంలో కార్మికుల దేశ వ్యాప్త సమ్మె విజయవంతం




**కృత్తివెన్ను,జూలై 9 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉన్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లు గా విభజించి కార్మికులకు వ్యతిరేఖ చట్టాలను తెస్తుందని దేశంలో ఉన్న కార్మిక చట్టాల పిలుపు మెరకు బుధవారం దేశవ్యాప్త సమ్మెలో బాగంగా కృత్తివెన్ను మండలంలో అంగన్ వాడి, ఆశ, రైతు, భవణ నిర్మాణ, వివిద సంఘలు సీ ఐ టీ యూ ఆధ్వర్యంలో సమ్మె విజయవంతం చేశారు. కృత్తివెన్ను మండలం సీతనపల్లి తహసీల్దార్ కార్యాలయం నుండి కృత్తివెన్ను మేడ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆశ, అంగన్ వాడి కార్యకర్తలు వై గోపి లక్ష్మి, వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ అంగన్ వాడీ, ఆశ మరియు స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కార్మికులపై తెచ్చే నల్ల చట్టాలను రద్దు చేయాలని వారు డిమాడ్ చేసారు. సీ ఐ టీ యూ బంటుమిల్లి మండల కో కన్వీనర్ కొమ్మాలపాటి రవి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్ వాడీలకు ఇప్పటి వరకు ఇచ్చేది గౌరవ వేతనమేనని గర్భినీ స్త్రీలకు బాలింత శిశువులకు పోషక ఆహర విషయములలో చాలా శ్రద్ధ చూపుతున్నారని అటువంటి వారికి సమాన పనికి సమాన వేతనం రూ. 26000/- ఇవ్వాలనీ సర్వర్ పని చేయక ప్రతిరోజు అంగన్ వాడి నివేదిక పంపించాలంటే ఇబ్బందిగా ఉందని అందుకు FRS ను రద్దు చేయాలని వారు కోరారు. పెద్ద పెద్ద బడా బాబులకు ,కార్పోరేట్లకు లక్షలకోట్లు అప్పు రద్దు చేస్తున్న కేంద్రప్రభుత్వం రైతులు తీసుకున్న అప్పులో రెండు లక్షల వరకు అప్పు రద్దు చేయాలని డిమాండ్ చేసారు. సాగు నీరు, ఎరువులు అందించాలని కోరారు. ID కార్డు ఉన్న భవన నిర్మాణ కార్మికులకు సంక్షేము బోర్డు నుండి క్లైమ్స్ వచేవని 12 14 మేమో ద్వారా గత ప్రభుత్వం నిలుపుదల చేసిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం సంక్షేమ బోర్డుని యదాతదంగా కొనసాగిస్తానని హమి ఇచ్చి సంవత్సరం జరిగినా హామీ నెర వేర్చ లేదని వెంటనే కూటమి ప్రభుత్వం హామీ నెరవేర్చి సంక్షేమ బోర్డు ని యదాతదంగా కొనసాగించాలని ఆయన తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అద్యక్షులు బొమ్మిశెట్టి శ్రీనివాస్, వెంకన్న, కనకేంద్రరావు, శరణం శ్రీను, మాట్లం నాగేశ్వరరావు కె. పరిమళ వై. గోపి లక్ష్మి , వెంకటేశ్వరమ్మ.వివిద సంఘాల నాయకులు కార్మికులు పాల్గోన్నారు.

# డ్రగ్స్ రహిత క్యాంపస్ లే లక్ష్యం... ఎస్ ఐ అర్జున్...



**పెనుగంచిప్రోలు,జూలై 9 (వార్తాప్రభ) :** ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమం లో భాగంగా పెనుగంచిప్రోలు సర్కిల్ పరిధిలో మేరకు విస్తృత తనిఖీలు నిర్వహించడం జరుగు తుందని పెనుగంచిప్రోలు ఎస్ ఐ అర్జున్ తెలిపారు. దేవాలయాలు, విద్యాలయాల సమీపంలో టొబాకో ఉత్పత్తులు విక్రయించే వారిపై కఠిన చర్యలు. తీసుకోనున్నట్లు విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ ఆదేశాల మేరకు జగ్గయ్యపేట సర్కిల్ పరిధిలో ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా వివిధ దేవాలయాలు, విద్యాలయాలు, కోచింగ్ సెంటర్లు, పరిధిలోని 20 కి పైగా బడ్డీ కొట్లను, పాన్ షాపు లనుతనిఖీ చేసిన పెనుగంచిప్రోలు ఎస్సై అర్జున్. దేవాలయాలు, ప్రార్థనాలయాలు విద్యాలయాలు, విద్యార్థుల సామూహికంగా ఉండే ప్రాంతాలలో టొబాకో ఉత్పత్తులను విక్రయించ కూడదని, నిషేధిత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం, మద్యపానం, చేయకూడదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కేసు నమోదు చేసి జరిమానాలు విధిస్తామని తెలిపారు. నిషేధిత మత్తు పదార్థాలను కలిగి ఉన్న, అమ్మిన, రవాణా చేసిన, నిల్వ చేసిన, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, బహిరంగ ధూమపానం, మద్యపానం చట్ట రీత్యా నేరమని ఎస్సై అర్జున్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు ఎస్సై అర్జున్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# కృషితో నాస్తి దుర్భిక్షం





**తిరువూరు,జూలై 9 (వార్తాప్రభ) :** ఉన్నత చదువులు చదివిన తాను నిర్వహించే వ్యాపార సంస్థ నందు సమస్య వస్తే తానే ముందుండి సమస్యను పరిష్కరించే దిశగా తోటి కార్మికులతో పాటు పని చేస్తూ వృత్తిపట్ల అంకిత భావం, క్రమశిక్షణ ఉంటే జీవితంలో ఉన్నత స్థానానికి వెళ్ళవచ్చు అని తెలియజేస్తున్న తిరువూరు పట్టణ జనసేన పార్టీ నాయకుడు శ్రీ రామిశెట్టి జగన్

# రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

**గన్నవరం, జూలై 9 (వార్తాప్రభ) :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం 33/11కేవీ గన్నవరం సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి శ్రీనివాసా ఫీడర్ మరియు 11 కెవి చిన్న అవుటపల్లి ఫీడర్ ట్రీ కటింగ్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును.. రేపు అనగా జూలై 10, గురువారం ఉదయం 09:00 గంటల నుంచి మధ్యాహ్నం 01:00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు మర్లపాలెం, విజయ మెడల్స్, వేపగుంట, మేఘన రోడ్, చిన్న అవుటపల్లి మొత్తం ఏరియా, ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును కావున గృహ వినియోదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు,పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.

# ఈనెల 14న శ్రీ లక్ష్మి గణపతి హోమం - ఈ.ఓ వై శ్రీనివాసరావు



**గుడివాడ,జూలై 9 (వార్తాప్రభ) :** స్థానిక మెయిన్ రోడ్ లో వెంచేసియున్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం లో ఈనెల 14వ తేది (సోమవారం) ఆశాడమాసం బహుళ చవితి సంకష్ట హర చతుర్థి పర్వ దినం సందర్భంగా శ్రీ స్వామి వారి ఆలయ ఆవరణలో శ్రీ లక్ష్మి గణపతి హెూమం పూజా కార్యక్రమం జరుగునని దేవస్థానం ఈ.ఓ. వై. శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భముగా హెూమం పూజ జరిపించు కొను భక్తులు రు. 516/-లు దేవస్థానం ఆఫీస్ నందు చెల్లించి తగు రసీదు పొంది మీ యొక్క గోత్ర నామములు నమోదు చేయించు కోవలసిన దిగ కోరారు. ఈ యొక్క హెూమం పూజకు కావలసిన పూజా సామాగ్రి దేవస్థానం వారే సమూకూర్చేదరని తెలిపారు. ఈ యొక్క హెూమం పూజా ఉదయం 10గం॥లకు ప్రారంభం అగునని కావున ఉభయ దాతలు కచ్చితముగా సమయం పాటించవలయునని, అలాగే భక్తులేల్లారు ఈ హెూమం పూజలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగోరుచున్నామనీ పేర్కొన్నారు.



బుధవారం నాలుగవ రోజైన గురుపౌర్ణమి వేడుకల్లో భాగముగా షిరిడి సాయిబాబా వారికి చందనోత్సవము పంచామృతాభిషేకం నాలుగు గంటల నుండి సాయి వ్రతములతో పాటు సాయంత్రం భాగవత పారాయణము యధావిధిగా జరిగాయి. పై కార్యక్రమంలో శ్రీ ద్వారకా సాయి సేవా సమితి, గుడివాడ ప్రెసిడెంట్ దండమూడి సీతారామస్వామి, వైస్ ప్రెసిడెంట్ మరీదు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**-గుడివాడ,జూలై 9 (వార్తాప్రభ) :**

# కార్మిక చట్టాల పరిరక్షణకై కార్మిక సంఘాల ఆందోళన




**విజయవాడ,జూలై 9 (వార్తాప్రభ) :** దేశావ్యాప్తంగ జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా సౌత్ సెంట్రల్ ఎంప్లాయిస్ సంగ్ విజయవాడ డివిజన్ ఆధ్వర్యంలో విజయవాడ రైల్వే స్టేషన్ ముందు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ యడ్ల నాగేంద్రబాబు మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎనిమిదవ సెంట్రల్ పే కమిషన్ కమిటీ వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు డివిజన్ అధ్యక్ష ,కార్యదర్శులు ఆకుల రాఘవేంద్ర, ఆమంచి వెంకటేశ్వరరావు లు మాట్లాడుతూ రైల్వే ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యూనిఫైడ్ పెన్షన్ స్కీం నూతన పెన్షన్స్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రైల్వే ల ప్రైవేటీకరణ విరమించుకోవాలని, 18 నెలల డి ఏ బకాయిలు వెంటనే చెల్లించాలని, బోనస్ పై సీలింగ్ ను వెంటనే ఎత్తివేయాలని, సి అండ్ డబ్ల్యూ డిపోలలో పెరుగుతున్న పని భారానికి అనుగుణంగా కొత్త పోస్టులు, కార్మికుల సంఖ్యను పెంచాలనీపాత డిమాండ్స్ అన్నింటిని నెరవేర్చాలని, కార్మికులు, ఉద్యోగుల పై పని ఒత్తిడి తగ్గించాలి, కొత్త పనులకు కొత్త పోస్టు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే కార్యాచరణ అతి త్వరలో ప్రకటిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్లు ఏ. రమేష్ ,దేగల శ్రీను, సి అండ్ డబ్ల్యూ బ్రాంచ్ కార్యదర్శి కర్నూల్ సుకుమార్, చైర్మన్ వెంకటేశ్వరరావు, ఇంజనీరింగ్ బ్రాంచ్ కార్యదర్శి ఎమ్మెస్ రావు, చైర్మన్ రమణారెడ్డి, మెడికల్ బ్రాంచ్ కార్యదర్శి శ్రీనివాసరావు, టికెట్ చెకింగ్ బ్రాంచి కార్యదర్శి బాలాజీ, స్టేషన్ బ్రాంచ్ కార్యదర్శి దాస్, చైర్మన్లు స్వర్గం శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు మణికుమార్ ఫణి రాజ్ కుమార్ ,అరుణ్ రాజ్ కుమార్, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమ్మె విజయవంతం...



**పెనుగంచిప్రోలు,జూలై 9 (వార్తాప్రభ) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పెనుగంచిప్రోలు మండలం లోని వివిధ సంఘాల కార్మికులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సి ఐ టీ యు నాయకులు దార నాగేశ్వర రావు, సి పీ యం నాయకులుగురవయ్య సిపిఐ నాయకులు కటారపు, కన్నయ్య ఇంటూరి ప్రవీణ్ తదితరులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర పాలక ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా కార్మికులు పెద్ద సంఖ్యలో ఈ సమ్మెలో పాల్గొన్నారని తెలిపారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ప్రధాని మోడీ కార్మికుల పోరాటాలు, ప్రాణత్యాగాల ద్వారా సాధించుకున్న 44 చట్టాలలో 29 చట్టాలను రద్దుచేసి కార్పోరేటర్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ ల ని తీసుకువచ్చి కార్మికులను కార్పొరేటర్లకు కట్టు బానిసలుగా మారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ అవలంబిస్తున్న తప్పుడు విధానాల కారణంగా సంఘాలు పెట్టుకునే హక్కులను కోల్పోవడంతో పాటు కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను అంబానీ, అదానీలకు దోచిపెడుతున్న నరేంద్ర మోడీ కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని దుయ్య బట్టారు . బ్రిటిష్ కాలంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాన్ని సైతం పెంచడానికి మోడీ పన్నా గం పన్నారని విమర్శించారు. కార్మికులకు న్యాయపరంగా ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును కూడా నిర్వీర్యం చేశారని, కార్మికుల పట్ల పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని తదితర డిమాండ్ల సాధన కోసం జరుగుతున్న సార్వత్రిక సమ్మెను చూసైనా ప్రభుత్వ పెద్దల్లో మార్పు రావాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామం లో ర్యాలీ నిర్వహించడం జరిగింది. పోలీస్ స్టేషన్ వద్ద మానవహారం లో అంగన్వాడి, ఆశ, మున్సిపల్,ఆటో యూనియన్, భవన నిర్మాణ కార్మికులు, వివిధ బ్యాంకుల ఉద్యోగులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ,సీపీఐ, సి పీ యం,నాయకులు పిడిమర్తి, బాబు తురక. కొండలు,దన్నమ్మ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజల విశ్వాసానికి కూటమి పాలన నిదర్శనం : ఎమ్మెల్యే రాము

● గుడివాడ 26, 27 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారం..





**గుడివాడ,జూలై 9 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వంపై ప్రజల విశ్వాసానికి ఏడాది పాలన నిదర్శనం అని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక 26, 27 వార్డుల్లో సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని ఎమ్మెల్యే రాము బుధవారం ఉదయం నిర్వహించారు. ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే రాము, ఏడాదిగా కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ప్రచార కరపత్రాలను అందజేశారు. పర్యటనలో భాగంగా కార్మిక నగర్ మున్సిపల్ పాఠశాలలో విద్యా దీవెన కిట్లను పరిశీలించిన ఎమ్మెల్యే విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల భవనం మరమ్మతులకు గురికావడంతో విద్యాశాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా తమ వీధులకు వస్తున్న ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు హారతులు ఇస్తూ, పూలమాలలు వేస్తూ ఘన స్వాగతం పలుకుతున్నారు. ప్రజలతో మమేకమవుతు సాగిన ఎమ్మెల్యే పర్యటనలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, పార్టీ సీనియర్ నాయకులు పిన్నమనేని బాబ్జి, లింగం ప్రసాద్, గోర్జి సత్యనారాయణ, గుడివాడ టిడిపి నాయకులు కంచనపల్లి సుబ్రమణ్యం, పోలవరపు ఉమామహేశ్వరరావు, నెరసు కాశీ, విజయ్, గుడివాడ జోన్స్, నిమ్మగడ్డ సత్యసాయి, గూడూరు సురేంద్ర, వేసపోగు ఇమ్మానుయేలు, సయ్యద్ జబిన్, శివశంకర్, జమీర్ భాష, షౌకత్, కొడాలి బాలు, రాజేష్, 26 వార్డు టిడిపి నాయకులు పైడిముక్కల వంశీ, శ్రీను, కట్టా శివ, మట్టా సుబ్రమణ్యం, పాతూరి బాజీ, మునిపల్లి సుబ్రమణ్యం, దుర్గ, సాయిరాం, ఎర్రమ్మ, కాశమ్మ, నాగూర్.. 27వ వార్డు టిడిపి నాయకులు కాగిత శివశంకర్, మురళీ లు టిడిపి అనుబంధం విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే రాము వెంట ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

# నిబద్ధతగల రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం స్వర్గీయ బాబ్జి

-గుడివాడ వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో స్వర్గీయ అడపా బాబ్జి 57వ జయంతి వేడుకలు



**గుడివాడ,జూలై 9 (వార్తాప్రభ) :** స్థానిక రాజేంద్రనగర్ లోని గుడివాడ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ స్వర్గీయ అడపా బాబ్జి 57వ జయంతి వేడుకలను బుధవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ బాబ్జి చిత్రపటానికి వైసిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, యువజన విభాగ అధ్యక్షుడు మెరుగు మాల కాళీ, ఎంపీపీ పేయ్యల ఆదాం, మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు అడబాల అప్పారావు, సీనియర్ నాయకులు పాలేటి చంటి తదితర నేతలు పూలమాలలతో నివాళులర్పించి జయంతి కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు తినిపించారు. అనంతరం నాయకులు మీడియాతో మాట్లాడుతూ నిబద్ధతగల రాజకీయాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బాబ్జి ప్రజల మన్ననలతో వివిధ ప్రాంతాల్లో ఓటమనేదే లేకుండా విజయాలు సాధించి, మున్సిపల్ కౌన్సిల్లో ప్రజల పక్షాన గళం వినిపించిన రాజకీయ ధీరుడని కొనియాడారు. నేటి తరం రాజకీయ నాయకులు బాబ్జి లాంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ప్రచార విభాగా అధ్యక్షుడు గంటా శ్రీను, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బాజీ, జిల్లా అధికార ప్రతినిధి ఎం.వి నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు పాలేటి చంటి, మాజీ కౌన్సిలర్ జ్యోతుల సత్యవేణి, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నాయకులు తులిమిల్లి యషయ్య, యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి అద్దేపల్లి పురుషోత్తం, సోషల్ మీడియా కన్వీనర్ తోట రాజేష్, కొంకితల ఆంజనేయ ప్రసాద్, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు చుండూరి శేఖర్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గంటా సురేష్, సాయన నాగబాబు, వెంపటి సైమన్, రెమల్లి నీలాకాంత్, బాబ్జి సేన నాయకులు తోట శివాజీ, అడపా పండు, పలువురు వైసిపి నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి సీఎం చంద్రబాబు : ఎమ్మెల్యే రాము

● 36 బాధిత కుటుంబాలకు.. రూ.20.20 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..



**గుడివాడ,జూలై 9 (వార్తాప్రభ) :** పేదల పక్షపాతి సీఎం చంద్రబాబు అని, పేద వర్గాల ఉన్నతికి ఎన్టీఆర్ స్ఫూర్తిని సీఎం చంద్రబాబు కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్థానిక ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక)లో నియోజకవర్గ పరిధిలోని 36 బాధిత కుటుంబాలకు రూ. 20.20 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మరియు ఎల్ఓసి పత్రాలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కూటమి నాయకులతో కలిసి బుధవారం మధ్యాహ్నం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పేదవర్గాల సంక్షేమమే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అనారోగ్య సమస్యలతో కష్టకాలంలో ఉన్న పేదవర్గాలకు భరోసాగా ఏడాది పాలనలోనే 490 కోట్ల ముఖ్యమంత్రి సహాయ నిధి నిధులు మంజూరయ్యాయన్నారు. ఇందులో గుడివాడ నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో రెండు కోట్ల 14 లక్షల చెక్కులు ఇప్పటివరకు అందించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. ఈ మేరకు ఇప్పటికే వృద్ధ వికలాంగ పెన్షన్లు పెంచడమే కాకుండా, సూపర్ సిక్స్ హామీలను వడివడిగా అమలు చేస్తుండటాన్ని మనందరం చూస్తున్నామని పేర్కొన్నారు. పేద వర్గాల అభ్యున్నతికి ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు చేస్తున్న కృషిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగుతానని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి అబ్జర్వర్ నూకాలమ్మ, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, పార్టీ నాయకులు నెరుసు కాశీ, నిమ్మగడ్డ సత్య సాయి, పోలాసీ ఉమా, గూడూరు సురేంద్ర, సిరిపురపు తులసీ రాణి, వీరభద్ర రావు, సాయన పుష్పవతి, గరికిపాటి రాంబాబు, కాళింగపేట టిడిపి నాయకులు సింగవరపు ప్రభాకర్, తమిళ్ శెట్టి టిడిపి నాయకులు తోట వెంకటేశ్వరరావు, మల్లికా బేగం, తేనేటి ఏడుకొండలు, కోడూరు ప్రభు బాధిత కుటుంబ సభ్యులు, టిడిపి అనుబంధ విభాగాల నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పంచాయతీలు ద్వార అధికారులు సుపారి పాలన అందించేలా కృషి చేయాలి



**కంకిపాడు,జూలై 9 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడు లోని మండల పరిషత్ కార్యాలయం నందు బుధవారం మండల స్థాయి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులు,డిజిటల్ అసిస్టెంట్స్, ఏఎన్ఎంలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి అనూష మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామ ప్రజలకు గ్రామపంచాయతీ ద్వారా సుపరిపాలన అందించే విధంగా అధికారులు కృషి చేయాలని సూచించారు, పంచాయతీ పరిధిలోని సంబంధిత శాఖలను సమన్వయ పరచుకుంటూ స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు కల్పన, నీరు సమృద్ధి, సామాజిక న్యాయం సామాజిక భద్రత, పచ్చదనం పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తూ పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలు పునరుద్ధరణకై అందరూ పోరాడాలి



**కంకిపాడు,జూలై 9 (వార్తాప్రభ) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అణగతుక్కుతున్న కార్మిక చట్టాలను పునరుద్ధరణకై కార్మికులు అందరు పోరాడాలని మండల సిఐటియు కార్యదర్శి నరేష్ పిలుపునిచ్చారు. దేశవ్యాప సమ్మె లో భాగంగా కంకిపాడు లో సీఐటీయూ మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బస్టాండ్ వెనుక గల మండేపూడి నాగభూషణం భవనం నుండి కంకిపాడు బస్టాండ్ బస్టాండ్ మీదుగా సినిమా హాల్ సెంటర్ వరకు భారీ ప్రదర్శనగా నిర్వహించి అనంతరం బస్టాండ్ వద్ద నిరసన ప్రదర్శించారు ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల రైతుల పట్ల వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు చేపట్టిన ఈ దేశవ్యాప్త సమ్మె ద్వారా కేంద్ర ప్రభుత్వం చేసిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని,కార్మిక చట్టాల పునరుద్ధరణకై అందరూ కలిసికట్టుగా పోరాడాలన్నారు. స్కీమ్ వర్కర్లకు, కార్మికులకు కనీస వేతనం 26,000 చెల్లించాలని, రైతు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర చెల్లించాలని, కౌలు రైతు లకు గుర్తింపు కార్డులు, పంట రుణాలు ఇవ్వాలని, ఉపాధిహామీ పథకం లో పనిదినాలను 200 రోజులకు పెంచాలని, రోజువారీ వేతనం 500రూపాయలకు పెంచాలని, ప్రభుత్వరంగా సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలని,విద్యుత్ సర్చార్జీలు,స్మార్ట్ మీటర్లను పెట్టారాదని,స్కీమ్ వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి కుమారి, అంగన్వాడి కంకిపాడు ప్రాజెక్టు కమిటీ అధ్యక్షురాలు వై నళిని కుమారి,రైతు సంఘం జిల్లా కమిటీ మెంబర్ సిహెచ్ శ్రీహరి,కంకిపాడు మండల రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు వి శివశంకర్, పి దుర్గాప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం చంటిబాబు,వి జాన్ మోజెస్, ప్రజాసంఘాల నాయకులు వై. జోజి,యు. రమేష్,ఈడా కోటేశ్వరరావు,కే నాంచారయ్య, వి వెంకటేశ్వరరావు, పి నాగేశ్వరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వెల్‌డన్ లక్ష్మీశ.. కీప్ ఇట్ అప్..

● రెడ్‌క్రాస్ సేవలకు కలెక్టర్ లక్ష్మీశకు గవర్నర్ ప్రశంసలు ● నిధుల సమీకరణ, సభ్యత్వ నమోదు, సామాజిక సేవలో కృషికి గుర్తింపు

**విజయవాడ, జూలై 9 (వార్తాప్రభ) :** ఎక్కడ విధులు నిర్వర్తించినా, ఏ హోదాలో ఉన్నా జనం నాడి పట్టి వారి బాగోగుల కోసం పరితపించే వ్యక్తిగా ఐఏఎస్ అధికారి డా. జి.లక్ష్మీశకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రస్తుతం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్‌గా, జిల్లా రెడ్‌క్రాస్ శాఖ అధ్యక్షులుగా సేవలందిస్తున్న ఆయనకు తాజాగా మరో పురస్కారం లభించింది. రెడ్‌క్రాస్‌కు నిధుల సమీకరణ, సభ్యత్వ నమోదులో విశేష ప్రతిభ కనబరచడమే కాకుండా.. సామాజిక సేవలో చేసిన కృషికి గుర్తింపుగా గౌరవ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ నుంచి కలెక్టర్ లక్ష్మీశ బుధవారం తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన వార్షిక సమావేశంలో అవార్డు అందుకున్నారు. వెల్ డన్.. కీప్ ఇట్ అప్ అంటూ లక్ష్మీశను గవర్నర్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో రెడ్‌క్రాస్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి, సంస్థకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పార్వతీపురం ఐటీడీఏ పీవోగా వినూత్నంగా ప్రెగ్నెంట్ ఉమెన్ హాస్టల్ ఏర్పాటుకు శ్రీకారంచుట్టింది మొదలు ఆపై ఎక్కడ పనిచేసినా విధి నిర్వహణలో ప్రత్యేక గుర్తింపు సాధించారు లక్ష్మీశ. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ ఎన్‌టీఆర్ జిల్లాలోనూ రెడ్‌క్రాస్ ద్వారా పెద్దఎత్తున కార్యక్రమాలకు సారథ్యం వహిస్తున్నారు. నవ్య రాజధానికి గేట్‌వే అయిన విజయవాడలో ఎప్పటికప్పుడు భారీ కార్యక్రమాలు జరుగుతుంటాయి. ఈ కార్యక్రమాల్లోనూ రెడ్‌క్రాస్ భాగమై వాటి విజయవంతంలో కీలకపాత్ర పోషిస్తోంది. రక్తదాన శిబిరాల ఏర్పాటు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై యువతను జాగృతం చేయడం.. ఇలా వివిధ కార్యక్రమాల్లో జిల్లా రెడ్‌క్రాస్ యూనిట్ ముందుంటోంది. పేదరికం లేని సమాజ నిర్మాణం లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడాలేని విధంగా ఆవిష్కరించిన వినూత్న పీ4 విధానం




అమల్లోనూ రెడ్‌క్రాస్ ఓ గొప్ప అడుగుతో అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఏకంగా ఒక సచివాలయం పరిధిలోని మొత్తం 278 బంగారు కుటుంబాలకు మార్గదర్శిగా వ్యవహరించేందుకు తాజాగా ముందుకొచ్చింది.

**ఈ అవార్డుతో మరింత బాధ్యత పెరిగింది:** గౌరవ గవర్నర్ నుంచి అవార్డు స్వీకరించడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని.. ఈ విజయం స్ఫూర్తితో రెడ్‌క్రాస్ ద్వారా సామాజిక సేవలో జిల్లాకు మరింత గుర్తింపు తెచ్చేందుకు కృషిచేస్తానని.. అదేవిధంగా స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాల సాధనకు టీమ్ ఎన్‌టీఆర్‌తో కలిసి ముందుకు వెళ్తానని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి ఏకే ఫరీదా, ఛైర్మన్ వైడీ రామారావు, వైస్ ఛైర్మన్ పి.జగన్‌మోహన్‌రావు, ట్రెజరర్ పి.రామచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి

**- మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి,సానా నాగజ్యోతి**

**కాకినాడ రూరల్,జూలై 9 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిధిలోని కార్పొరేషన్ ఒకటో డివిజన్లో నాయకుల ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మితో కలిసి రాజ్య సభ సభ్యులు సానా సతీష్ బాబు సతీమణి,సానా నాగజ్యోతి ముఖ్య అతిధిలు పాల్గొన్నారు. డివిజన్లో పర్యటించి ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వ పథకాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సానా సతీష్ బాబు సతీమణి సానా నాగ జ్యోతి మాట్లాడుతూ సుపరిపాలనలో తోలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఏ ఇంటికి వెళ్ళినా ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని,ప్రభుత్వ పాలన పట్ల ప్రజలంతా ఎంతో సంతృప్తితో ఉన్నారని తెలిపారు. తాను కుటుంబ సాధికారిక సమితి (కెఎస్ఎస్) సభ్యురాలుగా ప్రతి గడపకి వెళ్లి నాపరిధిలోని కుటుంబాలను కలసి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను వివరించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పేరాబత్తుల లోవబాబు,మాజీ డిప్యూటీ మేయర్ కాళ్ళ సత్తిబాబు, 49వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పాలిక ఉషారాణి,50 డివిజన్ త్రిమూర్తులు గాయత్రి, మహిళ నాయకురాలు బొజ్జ భవాని,లక్ష్మి డివిజన్ నాయకులు,చింతపల్లి అర్జున్,న్యూటన్ ఆనంద్,శివ,నులుకుర్తి వెంకటేశ్వరరావు గుబ్బల సత్తిబాబు,పెనమచ్చల విటల్ రాజు,తుమ్మలపల్లి వాసు, అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు



# అక్షరాస్యత పెంచడమే లక్ష్యంగా అక్షరాంధ్ర..

● ఈ ఏడాది ఆసక్తిగల వయోజనులైన 97,200 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చాలి.. ● జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

**ఏలూరు,జూలై 9 (వార్తాప్రభ) :** వయోజనుల్లో అక్షరాస్యతను పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉల్లాస్-అక్షరాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక కలెక్టర్ బంగ్లాలో వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి ఉల్లాస్ - అక్షరాంధ్ర జిల్లాస్థాయి అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 100 గంటల శిక్షణతో ఈఏడాది 97,200 నిరక్షరాస్యులను అక్షరాశ్యులుగా తీర్చిదిద్దే ఉల్లాస్అక్షరాంధ్ర కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు సమన్వయంతో జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలన్నారు. గత ఏడాది నిర్వహించిన ఉల్లాస్ కార్యక్రమం అమల్లో ఏలూరు జిల్లా రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో ఉందన్నారు. రాష్ట్రం వ్యాప్తంగా 2023 వ సంవత్సరంలో నిర్వహించిన క్యాస్ట్ సర్వే ద్వారా జిల్లాలో 15-59 సంవత్సరాలు మధ్య వయస్సు కలిగిన 3,16,441 మంది నిరక్షరాస్యులను గ్రామ , వార్డు సచివాలయాల శాఖల ద్వారా గుర్తించడం జరిగిందన్నారు. వారి నుండి ఏలూరు జిల్లాలో మొదటి విడతగా 2025-26 సంవత్సరం లో ఆసక్తిగల 97,200 మంది వయోజనులైన నిరక్షరాస్యులను ఎంపిక చేసి వారందరిని అక్షరాస్యులుగా చేయడానికి సంబంధిత శాఖల ద్వారా యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినట్లు తదుపరి మూడు సంవత్సరాల్లో మొత్తం 3,16,441 మంది నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా చేసి ఏలూరు జిల్లాని అక్షరాస్యతలో మొదటి స్థానంలోకి తీసుకుని రావాలని సూచించారు.ప్రస్తుతం చేపట్టిన రెండో దఫా అక్షరాంధ్ర అక్షరాస్యత కార్యక్రమం ఈనెల 20వ తారీకు వరకు మండలాలలో వాలంటరీ టీచర్స్ ని గుర్తించి, వారికి మ్యాచింగ్ బ్యాచింగ్ ద్వారా పదిమందికి ఒక వాలంటరీ టీచర్ ని ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఈనెల 21వ తారీకు నుండి 25వ తారీకు



వరకు ఒకరోజు జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈనెల 26వ నుండి ఆగస్టు 6వ తేదీ వరకు మండల స్థాయిలో వాలంటరీ టీచర్స్ కి, రిసోర్స్ పర్సన్స్ కి శిక్షణ కార్యక్రమాలు ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించాలన్నారు. ఆగస్టు 7వ తేదీ నుండి వచ్చే ఫిబ్రవరి వరకు 100 గంటల తరగతులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ శిక్షణ తరగతులలో వయోజనులైన నిరక్షరాస్యులకు ఫైనాన్షియల్ లిటరసీ, డిజిటల్ లిటరసీ, ఫంక్షనల్ లిటరసీ లలో శిక్షణ అందించాలన్నారు. అనంతరం మార్చి నెలలో వారికి పరీక్ష నిర్వహించాలన్నారు. ఏలూరు జిల్లా వయోజన విద్య నోడల్ అధికారి కెవివి సత్యనారాయణ మాట్లాడుతూ గత సంవత్సరం 2024 -25 సంవత్సరంలో ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమం ద్వారా 27 మండలాల్లో నిరక్షరాస్యులైన డ్వాక్రా గ్రూపు మహిళలను 7,321 మందిని గుర్తించి 7,286 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. సమావేశంలో జిల్లా వయోజన విద్య నోడల్ అధికారి కె వి వి సత్యనారాయణ, జెడ్పి సిఇఓ శ్రీహరి, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, డిఇఓ ఎం. వెంకటలక్ష్మమ్మ, ఐసిడిఎస్ ఈఈ మల్లిక, వయోజన విద్య అసిస్టెంట్ ప్రొజెక్టర్ అధికారి విజయకుమార్, జిల్లా పంచాయితీ,మెప్మా అధికారులు పాల్గొన్నారు..

# ఏడాది కాలంలో ఎన్నో చేసాం...

**- ఎం ఎల్ ఎ కాగిత కృష్ణ ప్రసాద్**



**పెడన,జూలై 9 (వార్తాప్రభ) :** పెడన పట్టణంలోని 2,3వ వార్డుల లో "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడాది కాలంలో అందచేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు తెలుపుతూ ఇంటింటికీ కర పత్రాలను పంపిణీ చేయడం జరిగింది అధికారంలోకి రాగానే ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను రూ.7వేలు లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు . అలాగే పింఛన్ ను పెంచి పేద కుటుంబాలకు ఇంటి పెద్ద కొడుకుగా చంద్రబాబు అండగా నిలిచారు. సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంట్లో ఆత్మీయ స్వాగతం లభించింది. ప్రజాప్రభుత్వ పాలనపై ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేయడం ఎంతో సంతోషానిచ్చింది. ఈ సందర్భంగా ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమం గురించి వివరించడం జరిగింది. భవిష్యత్తులో రాష్ట్ర గతిని మార్చే అభివృద్ధి ప్రణాళికలను కూడా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూమ్ (హన్ను) తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య ఇతర నాయకులు యర్రా రాజా వీణం శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు అధికారులు బూత్ యూనిట్ ఇంచార్జ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హిందీ సలహా సమితిలో ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌కు సభ్యత్వం



**ఢిల్లీ, జూలై 9 (వార్తాప్రభ) :** కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన రెవెన్యూ విభాగం లో పునఃరూపకల్పన చేసిన సంయుక్త హిందీ సలహా సమితిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ విద్యావేత్త, రచయిత ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ను సభ్యునిగా నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీకి ఆర్థిక మంత్రి ఛైర్మన్‌గా, సహాయ ఆర్థిక మంత్రి వైస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. విభిన్న కేంద్ర శాఖలైన రెవెన్యూ, వ్యయము, పెట్టుబడి, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ, కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ కార్యాలయాల పరిపాలనలో హిందీ భాషా వినియోగాన్ని ప్రోత్సహించడమే ఈ కమిటీ ముఖ్య ఉద్దేశంగా ఉంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన పార్లమెంటు సభ్యులు, భాషా నిపుణులు, హిందీ ప్రచార సంస్థల ప్రతినిధులు ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. అందులో భాగంగా లక్ష్మీప్రసాద్ గారికి అవకాశం లభించింది. పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న డా. యర్లగడ్డ హిందీతో పాటు తెలుగు భాషా అభివృద్ధికి విశేష సేవలు అందించారు. ఈ నూతన బాధ్యత ద్వారా కేంద్ర పరిపాలన వ్యవస్థలో హిందీ అభివృద్ధికి కృషి చేస్తానని యార్లగడ్డ తెలిపారు.

# మాట ఇస్తే మడిమ తిప్పం

**- భారీ నీటి పాడుదల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు**





**విస్సన్నపేట,జూలై 9 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు పొద్దు పోయే వరకు ఇంటింటికి వెళ్లి ఆప్యాయతతో పలకరించి అవ్వ తాతల ఆశీస్సులు అందుకున్నారు. పాఠశాల విద్యార్థిని తో మాట్లాడుతూ ఎంతమంది చదువుకుంటున్నారు అని అడిగి వివరాలు తెలుసుకొని అక్కకు నీకు ఇద్దరికీ తల్లికి వందనం కార్యక్రమం లో భాగంగా ఇద్దరికీ విడివిడిగా 15 వేల రూపాయలు అందాయా అని అడిగారు. చిన్నారి చెప్పిన సంతృప్తికరమైన మాటలకు ఆయన ఆనందపడ్డారు. అవ్వతో మాట్లాడుతూ చంద్రన్న కూటమి ప్రభుత్వంలో ప్రతినెలా నీకు ఎన్టీఆర్ భరోసా కార్యక్రమంలో భాగంగా వృద్ధాప్య పింఛను నాలుగు వేలు వస్తున్నాయా అని అడగడంతో అవ్వ మహదానందంగా వస్తున్నాయని చెప్పారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అదే 20 19 ఎన్నికలలో జగన్మోహనరెడ్డి భార్య భారతి రెడ్డి ప్రతి ఒక్క విద్యార్థినికి 15 వేల రూపాయలు అమ్మ వడి అందిస్తామని చెప్పి గెలిచిన తర్వాత ఒకరికే ఇచ్చారన్నారు. మాట తప్పటం చంద్రన్న ప్రభుత్వానికి లేదన్నారు. ఎల్లవేళలా అవ్వ తాతలు, ప్రతి అన్న ప్రతి తమ్ముడు అక్క చెల్లెమ్మల ఆశీస్సులు అందరివి కావాలని నమస్కరించారు. ఈ కార్యక్రమానికి ముందు సూర్య లక్ష్మీనారాయణ దేవాలయ వేద పండితులు మంత్రివర్యులు తో పాటు తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావులకు ఆలయ ధర్మకర్త ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు వేద పండితుల వేదమంత్రాలతో సన్నాయి మేళాలతో పూల వర్షం కురిపిస్తూ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు, మాజీ అధ్యక్షులు మట్టా వేణుగోపాలరావు, గ్రామ సర్పంచ్ నాగమణి పాపారావు, జిల్లా మహిళా నాయకురాలు నాదెళ్ల నాగమణి, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాజా, టిడిపి సీనియర్ నాయకులు రాయల రాజా యూత్ నాయకుడు ముత్తంశెట్టి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనులపై ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సమీక్ష.



**అవనిగడ్డ,జూలై 9 (వార్తాప్రభ) :** నియోజకవర్గంలో చేపట్టిన డ్రైనేజీల పనులు నూరుశాతం నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. బుధవారం అవనిగడ్డలోని తమ కార్యాలయంలో డ్రైనేజీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. లింగన్నకోడు కిక్కిస తొలగింపు, గుండేరు పూడికతీత పనులు జరుగుతున్న తీరు అధికారులు వివరించారు. కృష్ణాపురం - నరసింహాపురం కిక్కిస తొలగింపు పనులకు ప్రతిపాదనలు రూపొందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఎస్.డీ.ఎం.ఎఫ్, ఓ అండ్ ఎం పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో డ్రైనేజీ శాఖ ఈఈ బీ కిరణ్ బాబు, డీఈఈ జే.బాబు నాయక్, ఏఈఈలు అబ్దుల్ కరీం, చిరంజీవి పాల్గొన్నారు.

# వ్యవసాయ సహకార సంఘాలకు నూతన అధ్యక్షులు నియామకం





**పెడన,జూలై 9 (వార్తాప్రభ) :** పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం నూతన అధ్యక్షులను నియమించింది. త్రిసభ్య కమిటీ పేరుతో ఒక అధ్యక్షుడిని మరో ఇద్దరు డైరెక్టర్లను లను నిర్మించడం జరిగింది. దావోజిపాలెం సొసైటీకి అధ్యక్షుడిగా కాగిత నాగేశ్వరరావు డైరెక్టర్లుగా బొల్ల అమలేశ్వర రావు అబ్దుల్ సమ్మద్ లను నియమించారు. నందమూరు విశాల సహకార పరపతి సంఘానికి అధ్యక్షునిగా మన్నే శ్రీనివాసరావు మట్టా సుబ్రహ్మణ్యేశ్వర రావు పరసా వెంకటేశ్వరరావు నందిగామ సొసైటీకి అధ్యక్షునిగా యరగాని నాగరాజు డైరెక్టర్లుగా కాగిత వీర వెంకట నాగ దుర్గ ప్రసాద్ బొడ్డు నాగేశ్వరరావు నియమించారు. అలాగే కవిపురం సొసైటీ అధ్యక్షుడిగా పుట్టి శ్రీనివాసరావు డైరెక్టర్లుగా కటకం సుబ్రహ్మణ్యేశ్వర రావు కాగిత కృష్ణాంజనేయులు నియమించారు. కుంకేపూడి సొసైటీకి అధ్యక్షుడిగా కట్టా నాగరాజు డైరెక్టర్లుగా చీర్ల కృష్ణ మోహనరావు పామర్తి గోపయ్యలను ప్రభుత్వం నియమించింది. వీరంతా కూడా తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు. జనసేన పార్టీకి సంబంధించి మూడు సొసైటీలు కేటాయించారని ప్రచారం జరుగుతున్నప్పటికీ ఏ ఒక్కటి కూడా అధికారికంగా ఇప్పటివరకు ప్రకటించకపోవడం విశేషం.

# ప్రశాంతంగా ముగిసిన బంద్




**అవనిగడ్డ,జూలై 9 (వార్తాప్రభ) :** డిమాండ్ల సాధన కోసం కార్మిక సంఘాల వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన భారత్ బంద్ నియోజకవర్గంలో కొనసాగింది.బంద్ లో బాగంగా చల్లపల్లి కెడిసిసి బ్యాంకు ఎదుట బంద్ కు సంఘీభావం తెలిపి నిరసన వ్యక్తం చేసిన ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, మద్దతు తెలిపిన ప్రజాసంఘాల నేతలు పెద్ద ఎత్తున నినదించారు.బంద్ ప్రశాంతంగా ముగిసింది.

# వినియోగదారుల సంక్షేమానికే రైతు బజార్లు - జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ

● మైలవరం రైతు బజారు ను సందర్శించిన జెసి

**మైలవరం,జూలై 9 (వార్తాప్రభ) :** వినియోగదాలు, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం రైతు బజార్లను ఏర్పాటు చేసినట్లు ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు.మైలవరం పట్టణంలోని రైతు బజారు ను ఆమె బుధవారం సందర్శించారు.రైతు బజార్లో ఖాళీగా ఉన్న షాపులను రైతులు వినియోగించు కొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. రాజకీయాలకు తావు లేకుండా రైతు బజార్లో ఖాళీగా ఉన్న షాపులను రైతులతో పాటు అర్హత కలిగిన అన్ని వర్గాల వారికి అద్దె ప్రాతిపదికన ఇవ్వటం జరుగుతుందన్నారు.పట్టణాలలో ఉన్న రైతు బజార్లో కన్నా గ్రామీణ ప్రాంతాలలో ఉండే రైతు బజార్లలో అద్దె తక్కువగా ఉంటుందన్నారు. మైలవరం పరిసర ప్రాంతాలలో పండించిన కూరగాయలను రైతు బజారులో అమ్మకాలు చేయటం





అభినందనీయమన్నారు.రైతులు రైతు బజారుకు తీసుకువచ్చే కూరగాయలను ఆమె నిశితంగా పరిశీలించారు. రైతు బజార్ నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత గురించి ఆమె ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్, అబ్దుల్ దరియా రెవెన్యూ, రైతు బజార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188